రైతుబిడ్డలు

సాంఘిక నాటకం





[illegible] గోపాలరావు

రైతుబిడ్డలు

(సాంఘిక నాటకం)

★

రచన

కొడాలి గోపాలరావు

★

క్రాంతి పబ్లికేషన్సు, తెనాలి.

ద్వితీయ ముద్రణ - ౨౦౦౦

ముద్రణ: -:సాయి ప్రింటర్స్,:- తెనాలి.

1954–మే

మూల్యం 1–0–0

శ్రీ కొడాలి గోపాలరావు

పెదరావూరు P.O.

తెనాలి తాలూకా, (గుంటూరు జిల్లా.)

అంకితం

నిండు హృదయంతో

ప్రియమైన

నాన్న

గారికి

అంకితం

కొడాలి గోపాలరావు.

పరిచయం

శ్రీ కొండాలి గోపాలరావుగారు వ్రాసిన రైతుబిడ్డలు నాటకం చూస్తుంటే, నిజంగా ఒక రైతుకుటుంబం రంగంమీదికొచ్చి తమ కష్టసుఖాలు వెళ్లబోసుకుంటున్నట్లుగా వుంటుంది చిన్నకొడుకు రంగారావు కథానాయకుడులాగా కథ చుట్టూ తిరిగి వచ్చినప్పటికి యిందులో ఆకుటుంబమంతా కథానాయికత్వం వహిస్తుంది. అందువల్లనే యీ నాటకానికి "రైతుబిడ్డలు" అని నామకరణం.

భూస్వామిబుద్ధి మాంద్యంలాగే కామయ్య అవ్యాజ వ్యాసాంగానికి కారణం లేకపోయినా కామయ్య. భీమన్నల పాత్ర కల్పన నాటకానికి జీవం పోసిందని చెప్పాలి.

రంగారావు చంద్రం. కామయ్య రాఘవయ్య జగన్నాథరావు నరసయ్య పరస్పర విరుద్ధ స్వాభావాలుగల పాత్రలు. వీరి మధ్యనున్న వెత్యాసాల తాలూకు సంఘర్షనే కథావస్తు. శ్యామల కేవలం బలిజంతువు. బుద్ధిమంతులైన ప్రేక్షకులు మాదిరిగానే సుశీలసత్యంలు సాక్షిమాత్రులు. గ్రంథకర్త స్థూలంగా గ్రామీణ జీవిత వాస్తవికతను, మెలికించ చూచాడనటంలో అతిశయోక్తిలేదు. పల్లెపట్టుమీద అనేకనాటకాలు వెలువడిన నేడుకూడా యిందులో వకనిజాయితీ ఒక క్రొత్తదనం విస్పష్టంగా కనిపిస్తాయి.

ప్రయాగ 17-3-54

తలవని తలంపు

ఈ నవ్య వసంతంలో ప్రపంచం నాలుగు చెరుగులా కోటానకోట్ల శ్రామిక ప్రజలు. రక్తాక్షర లిఖితమైన "మే" పర్వ దినాన్ని జరుపుకొంటున్నారు. రక్తాశ్రువుల్ని చిందించి. ఆత్మార్పణ గావించి, విప్లవ కేతనాన్ని ఎగురవేసిన ఈ పర్వదినం నాడు "క్రాంతి పబ్లిషింగ్ కంపెనీని" స్థాపించటం. దానిద్వారా ఈ "మే" ఒకటిని "రైతుబిడ్డలు" ద్వితీయముద్రణ ప్రారంభించడం జరిగింది. క్రాంతి పబ్లిషరుగారైన శ్రీ నారిశెట్టి ఉమామహేశ్వరరావుగారు ఈ నాటకాన్ని యింతత్వరలో వెలుగులోకి తీసుకువచ్చినందులకు వారికి నా ధన్యవాదాలు. సాహిత్యసేవకై వీరు చేయనున్న ఈకర్తవ్య నిర్వహణలో ఆంధ్రప్రజల ఆదరాభిమానాలు లభించగలవనటంలో సందేహంలేదు.

ఈ నాటకానికి ముఖచిత్రం వ్రాసిన శ్రీ గోలి శేషయ్య గారికి పరిచితిని వ్రాసి యిచ్చిన ప్రాయాగ,,కు. ముద్రణ విషయంలో తోడ్పడిన శ్రీ సాయిప్రింటర్సు వారికి నా అభివందనములు. ఈ నాటకము ప్రదర్శించు సమాజాలవారు ప్రదర్శనలో కలిగిన అనుభూతుల్ని అందచేయగలరని ఆశిస్తూ

అభివందనములతో

కొడాలి గోపాలరావు

ఇందులో.....

నరసయ్య	—	మధ్యరకం రైతు
చంద్రం రంగారావు	—	నరసయ్య కొడుకులు
సత్యం	—	నరసయ్య అల్లుడు
రాఘవయ్య	—	నరసయ్య బంధువు
కోటిగాడు	—	నరసయ్య నౌకరు
జగన్నాథరావు	—	భూస్వామి
కామయ్య	—	చెట్టుక్రింద ప్లీడరు
భీముడు	—	రౌడీ

స్త్రీలు

సుశీల	—	నరసయ్య కుమార్తె
శ్యామల	—	జగన్నాథరావు కుమార్తె

స్థలం — ఒక పల్లెటూరు

కాలం — వర్తమానం

రైతుబిడ్డలు

-: ఒకటవ రంగం :-

(తెర)

[అది నరసయ్యగారి యిల్లు. యింటిముందు వసారా. వసారాలో రెండు మంచాలు. ఒక ముక్కాలపీట. దక్షిణపువైపుగోడ ప్రక్కన గడంచి. దానిమీద నాలుగు వడ్లబస్తాలు. ఉత్తరపువైపు గోడమూల వ్యవసాయపనిముట్లూ, గోడలకు అక్కడక్కడా దేవతల ఫొటోలుంటాయి. నరసయ్య చిన్నకొడుకు రంగారావు బయటనుండి వస్తాడు. వయస్సు 28 సంవత్సరాలు. సామాన్యమైన గుడ్డలు, వస్తూనే]

రంగా:- అమ్మాయ్...సుశీ...

సుశీ:- (వస్తూనే) దేనికన్నయ్యా? (వయస్సు 16 సంవత్సరాలుంటాయి. అంతా రంగారావు పోలికే. సామాన్యమైన గుడ్డలే అయిన అవి కాస్త కొత్తగావుంటయి.)

రంగా:- తిండి పెట్టేదేమన్నావుందా?

సుశీ:- (ముఖం చిన్నబుచ్చుకొని) యిప్పుడు పెట్టనన్న దెవరు? గడపలో కాలుపెట్టావో లేదో అప్పుడే తగాదా?

రంగా:- నోరుమూసుకొని పదా. నాకవతల పనుంది.

సుశీ:- వీధులెంట తిరిగే. నేనా?

రంగా:- (ఎగతాళిగా) కాదు. విస్తరాకు లెత్తేపని.

సుశీ:- (బాధగా, అందుకు పనికిరావాలిసిందే మనం. ఒక పనా, పాటా? యదాస్తమానం దిక్కుమాలిన తిరుగుడేకదా? పొలంపని ముట్టేదిలేదుగదా! పోనీ యింటిదగ్గర గొడ్డూ గోదనన్నా మేపుతావాలంటే అది అసలేలేదు.

రంగా;- అయిందా వుపన్యాసం?

సుశీ:- నలుగురూ నిన్నుగురించి ఏమనుకుంటున్నారో నువ్వు వింటున్నావా అన్నయ్యా? నువ్వు యిలా తిరిగితే నీకు పిల్ల నెట్లా యిస్తారు? పెళ్ళెట్లావుతుంది?

రంగా:- (హేళనగా) నీకెందిగా! చాల్లే! సంతోషించు.

సుశీ:- (కోపముతో) నువ్వు యిలా తిరిగి యేమైపోదామని.

రంగా:- (పరిహాసంగా) మనిషినైపోదామని.

సుశీ:- (చికాగ్గా) మామాట నువ్వెందుకింటావులే. నాన్న నీకోసం (మధ్యలో)

రంగా:- (నవ్వుతూ) చచ్చేటట్లుగాతిని, నిశ్చితంగా నిద్ర పోతున్నాడుకదూ?

సుశీ:- అనయ్యా (కోపముతో) నీకు చిన్నా పెద్దా లేకుండా పోతుంది మరీను.

రంగా:- చాల్లే! ఆవు సోది. పద తిండి పెడుదువుగాని. (వెటకారంగా) ఈ యింటి నుద్ధరించటానికి మీరంతా వున్నారుగా? చాల్లే!

సుశీ;- మేము ఉద్ధరిస్తామని నీతో చెప్పామా? దరిద్రపు స్నేహాలుపట్టి నువ్వే ఉద్ధరిస్తున్నావుగా. నలుగురిలో ఛీ. ఛీ. అనిపించుకుంటాను.

రంగా:- ఎవ్వడు నన్ను ఛీ. ఛీ. అంది. వాణ్ణి డొక్క పగల దీస్తాను.

సుశీ:- నోరుంచేసరి. నాకెందుకులే. యిన్నేళ్ళు వచ్చినాక నీకు తెలియాలికాని.

రంగా:- నాకు తెలుస్తూనేవుంది. నువ్వు ఈ యింటికి పెత్తందారి వయ్యావని

సుశీ:- యింటికి వస్తూనే అదిరించి బెదిరించి రావటం. తిని పోయి వీధులెంట కొంపా గోడీ లేనివాడికిమల్లే తిర గటం. ఛీ ఛీ పాడు బ్రతుకు. (వెళ్ళబోయింది)

రంగా:- ఏమన్నావ్ (కొట్టబోతాడు. సుశీల ఏడుస్తూ విడి లించుకొంటుంది) జాగ్రత్త. పద. తిండిపెడుదువుగాని.

సుశీ:- (కోపంతో) నేను పెట్టనుపో (అలుగుతుంది)

రంగా:- (పైకొస్తూ) చంపేస్తాను.

సుశీ:- నాన్నను రానీ చెప్తాను. (ఏడుస్తూ)

రంగా:- ఓ పెద్దఆత్మరక్షకుడు దొరికాడు (ఎగతాళిచేస్తూ) పద అన్నం పెడుదువుగాని.

సుశీ:- నేనెందుకు పెట్టాలి.

రంగా:- తంతాను.

సుశీ:- ఏది! తన్ను చూద్దాం. (నిర్భయంగా)

రంగా:- తిండి పెట్టవన్నమాట.

సుశీ:- హు హు

రంగా:- నేనే పెట్టుకుతింటాను. (వెళ్ళబోతాడు)

సుశీ:- (అసహ్యంగా) సిగ్గులేకపోతేసరి

రంగా:- ఏమన్నావ్ (కొట్టబోతాడు సుశీలఅరుస్తుంది. యింతలో నరసయ్య వస్తాడు)

నర:- (కోపంతో) ఏమిట్రా అది? ఏమిట్రా దున్నపోతా? ఆడపిల్లను కొడతావా? నువ్వు కడుపుకి అన్నంతినటం లేదట్రా?

రంగా:- (ఆగిపోయి) బ్రతికిపోయావుపో! (లోపలకు వెళ్ళాడు రివ్వున. సుశీల కన్నీళ్ళుతుడుచుకుంటూ నరసయ్య దగ్గర కొస్తుంది. నరసయ్య తల నిమురుతూ)

నర:- (ప్రేమపూర్వకంగా) కొట్టాడా?

సుశీ:- (లేదన్నట్లు తలవూపుతుంది)

నర:- వాడసలే వట్టి పశువు. వాడిజోలి కెందుకెళ్ళావమ్మా? వాడిపుటకతగలెయ్య. వాడిమూలంగా నాపరువుప్రతిష్టలు నాశనమైపోతున్నాయి. (బాధగా) నాకడుపున చెడపుట్టాడు. ఛీ, ఛీ, నన్ను నవ్వులపాలు చేస్తున్నాడు. (మంచంమీదకూర్చుంటూ) కాసినిమంచినీళ్ళు తెచ్చి పెట్టమ్మా!

సుశీ;- తెస్తానుండునాన్నా (లోపలకువెళ్ళును)

నర;- (నిట్టూర్చి) ఓరిభగవంతుడా? నేనెంతపాపం చేస్తేనాకి లాంటి సంతానాన్నియిచ్చావురాతండ్రి!

సుశీ:- (లోపలనుండి) అయ్యో? ఆపెట్టెలో ఏమున్నయ్యన్నాయి యేమిటది?

రంగా:-(కోపంతో) నోరెత్తావాచచ్చావే? పో? అవతలకు

సుశీ;- (యేడుస్తు) నాన్నా...నాన్నా.. అన్నాయిపెట్టెలుపగలగొడుతున్నా -. అన్నాయి నీకుదండం పెడతాను నా పెట్టెలంటుకోకు.

నర:- (ఉద్రేకంగా) ఒరేయ్ దున్నపోతా,. ఏమిట్రా నీకేమొచ్చిందరాపోయేకాలం? ఈకొంపకు నువ్వేకౄడదాపురిచావురా? (లేచి లోపలకువెళ్ళబోతాడు. వాకిట్లోకి రంగారావేరివ్వున వెళుతూ ఎదురౌతాడు. నరసయ్య

కోపం పట్టలేకుండవుండాడు. ఏంచెయ్యటానికి తోచక కాంగ్రెంచి క్రిందఊస్తాడు.) ఛీ నీబ్రతుకు తగలెయ్య

రంగ:- (రంగారావు పోతున్నవాడల్లా హఠాత్తుగాఆగికోపంతో చురచురాచూస్తాడు)

నర:- (కోపంతో) కొడతావట్రాముండా? దయ్యప్పుగ్రుడ్లేసుకుని చూడగానే భయపడతాననుకున్నా! (రంగారావు వెళ్ళిపోతాడు. సుశీల మంచినీళ్ళ గ్లాసుతో వస్తుంది)

సుశీ:- యివిగోనాన్నా మంచినీళ్ళు (యిస్తుంది)

నర:- (తీసుకుంటూ) ఏంతీసుకువెళ్ళాడు?

సుశీ:- నాపెట్టెపగలకొట్టి నువ్వుమొన్న మహాశివరాత్రినాడు యిచ్చిన పదిహేనురూపాయలు ఎత్తుకెళ్ళాడు.

నర;- చావనీయి, వాడిపుటక తగలెయ్య. యికవాడిజన్మఅంతే రామ రామ నలుగురిలో తలెత్తుకోవటానికి రుణంలేదు కదా! కొంపలంమ్మటతిరగటం చీట్లపేకలూ ఊరంతా అప్పులటా నామాన మర్యాదల్ని గంగలో కలుపుతున్నాడు నేనిస్తాలేఊరుకోమ్మా నీడబ్బు(ఏట్టూర్చి)ఏనాడు చేసుకున్నకర్మో యివ్వాళ అనుభవిస్తున్నాను.

సుశీ:- యివ్వాళ అనుకుంటే లాభమేముందినాన్నా వాణ్ణి చిన్నప్పటినుండీ తయారుచేసిందిఅట్లా మీరు కాదూ?

నర:- బాగుపడి చస్తాడనుకున్నాంకాని యిలాబరితెగినఅడ్డగాడిదల్లే వీధులెంట తిరుగుతాడనుకున్నానా?

సుశీ:- ఆవేళవాణ్ణిచదివించమంటే మీరువిన్నారుగాదయ్యో? అబ్బాయికందిపోతాడనుకుంటే యివ్వాళఎందుకూపనికి

కిరాకుండా తిరుగుతున్నాడయ్యో మొక్కనాడువంచంది మానయ్యింతరువాత వంచగలమా?

నర:- ఏమిటోఅంతాకర్మ

సుశీ:- సరే భోజనానికి లేవండినాన్నా

నర:- లేస్తాలే ఆకలి కావటంలేదు యికవాడుచూడటోతే నామాటవిన్నాడా? కొండకు వెళ్లొద్దురాఅన్నా

సుశీ:- (ఆత్రుతగా) ఎంజరిగింది నాన్నా

నర:- ఆ...ఏముంది...ఆకొండదెగ్గర ఈసంవత్సరం కలరాలు చాలాతీ ంగా వున్నయట చాలామంది చనిపోతున్నా రట (నిట్టూర్చాడు)

సుశీ:- ఎవరుచెప్పారు?

నర:- కొండకెళ్ళి వచ్చినవాళ్ళే.

సుశీ:- ఏకొండ దగ్గరా?

నర:- పెద్ద కొాకడదగ్గరే

సుశీ:- మరి అన్నయ్యా వాళ్ళు...

నర:- (నిరుత్సాహంగా) ఏమో పిచ్చిసన్నాసి

సుశీ:- కొండకెళ్లినవాళ్ళని అడక్కపోయావా వుండు మనరాఘు వయ్య బాబాయి వెళ్ళినట్లున్నాడుఅడిగివస్తాను(వెళ్ళింది కొద్దిసేపటికితిరిగివస్తుంది.)వస్తున్నాడునాన్నా బాబాయి

నర:- (దగ్గుతాడు కొద్దిసేపు నిశబ్దం యింతలో రాఘువయ్య వస్తాడు వయస్సు 35 సంవత్సరాలుంటయి. పైపంచబా గుగా జారవేశాడు కట్టుపంచ కాళ్ళకు అడ్డుపడుతూనేల యునుకుంటుంది. బక్కపలచగా బారుగావుంటాడునోట్లో

పెదాలమధ్య పుగాకుకాడవుంది. ఒక కాడచించి చుట్ట
చుట్టుకుంటు నిర్లక్ష్యంగా వచ్చాడు)

నర:— రారా రాఘవయ్యా రా

రాఘు;—దేనికే నరసయ్యన్నా పిలిచావట

సుశీ:— (ఆత్రుతగా) నువ్వు కొండకువెళ్ళలేదా బాబాయి

రాఘు:—(కూర్చుంటూ) వెళ్ళేనుగా (చుట్టముట్టిస్తాడు)

నర:— వెళ్తేమావాడు కనిపించాడా?

రాఘు:—ఆరివీడిశిగతరగా పట్టివెధవ పుగాకిచ్చాడు వట్టితడిముద్ద ఎన్నిపుల్లలుపెట్టికాల్చినా కాలిచావందే మరీఈకోమటి నరసయ్యాకు పోయ్యేకాలం వచ్చిందే నరసయ్యన్నా (చుట్టచివరకొరికి క్రిందవూస్తాడు)

సుశీ:— ఏంబాబాయి అన్నాయి కనుపించలా

రాఘు:-ఎవరూ మనచంద్రమేనా?

నర:— అవునురా

రాఘు:—ఆ, కనుపించకేం కనుపించాడు, నేనువచ్చేటప్పుడు మాట్లాడానుగూడాను

నర:- యిదేం అనోళంరా కొండదగ్గర కలరావ్యాధి తీవ్రంగా

రాఘు—ఉన్నమాటయదార్థమే. కాని, మనవాడు ఈపాటికి వస్తూనేవుండాలి. నిన్ననే ఎడ్లపందాలు గూడాఅయి పోయినై.

నర— పందాల్లో యేవూరి ఎడ్లుగెలిచినైరా ఈసంవత్సరం?

రాఘు—మనఊరియెడ్లే గెలిచినై.

సుశీ— ఎవరివి బాబాయి గెలిచినది?

రాఘు– ఈచుట్టుప్రక్కల పదియిరవై ఊళ్ళల్లో మీఎడ్లను ఓడించేయి వున్నయ్యా?

సుబీ:- మాఎడ్లుగెలిచినయ్యా బాబాయి,

రాఘు:- ఔను, ఒసి వాటితల్లిశిగతరగ, మరీఆపాలబట్లయెద్దు కాడిక్రిందనిలిచిందటే నరసయ్యన్నా? బండికట్టికన్ను మూసితెరిచేలోగా ఆవతలఅద్దుదగ్గర కెళ్ళిఆగినై యనుకో? అసలు రెండూ రెండేనే సిహ్వాపుపిల్లలు.

నర:- అదంతా మాపెద్దవాడి తరిఫీదురా, అసలుఆఎడ్లంటేనే వాడికిపంచప్రాణాలు.

సుబీ:- అన్నాయి యిరవైనాలుగు గంటలూ ఆఎడ్లదగ్గిరే ఉంటాడు.

నర:- మా ఎడ్లమీద ఓడిపోయింది ఎవరివిరా!

రాఘు:- (చుట్టపొగవేసి) యింకెవరివీ? మన ఊరిషావుకారు గారివే, ఒసి వాటిపడిచావ! ఊరపందుల్లేలిని తెగ బలిసినైకాని కాడిగట్టగానే గుడ్లుమిటకరించి ఎదురు తిరిగి నిలబడ్డయ్యేనరసయ్యన్నా.

నర:- (నవ్వి) అవి ఎప్పుడూ అంతేరా!

రాఘు:- ఈసంవత్సరం కొండదగ్గర అన్నివేల జనాన్ని మూర్ఛ పోగొట్టినై మీఎడ్లేననుకో! అరెరె ప్రతివాడు ముక్కుమీద వేలువేసుకొన్నారే నర్సయ్యన్నా! మీఎడ్లను చూట్టానకి వచ్చేజనం పోయ్యేజనం ఒహ్హో! ఆతీర్థ ప్రజలంతా యిరగబడిందనుకో! ఒకప్రక్కన తనయెద్లు ఓడిపోయినందుకు సిగ్గుపడిచావక పైగా సవాళ్ళుచేశారు షావుకారుగారు.

నర:- మావాడు ఏమని చేయలేదుగదా?

రాఘు:- అంతవరకువచ్చినాక ఏవరూరుకొంటాడే! తలోక మాటా అన్నారు,

సుశీ:- ఎవరినీ?

రాఘు:- ఆజగన్నాథంగుంపునే.

నర;- మావాడుగూడా యేమన్నా అన్నాడా?

రాఘు:- ఏదోయిద్దరూ కీచులాడు కున్నారు. నువ్వెంతంటే, నువ్వెంతని?

నర:- బాగానేవుంది యిదా వాడు చేసిన ఘనకార్యం పందాలకు వెళ్ళిపోట్లాట తెచ్చాడు?

రాఘు:- వాడితప్పేముందే నరసయన్నా, వోడిపోయిందిచాలక వాళ్ళే సవాల్లు చేశారు.

సుశీ:- వాళ్లు చేస్తే...

రాఘు:- ఏం? డబ్బుగలవాడైనంతమాత్రాన అభిమానం చంపుకొని అన్ని వేలమందిలో వాళ్ళచేత అడ్డమైన మాటలు పడమంటారంటే నర్సియన్నా?

నర:- బాగానేవుంది. మీరంతా వెళ్లి యిదట్రా చేసింది. వాడసలే తొందరమనిషి. పెద్దవాడివి నీకన్నా తెలియనక్కర్లేదట్రా! రాఘువయ్యా?

రాఘు:- నన్నేంజేయమంటావే? ఎద్దు వోడిపోగానే నలుగురూ నాలుగన్నారు. దాంతో వాడికి శివమెక్కింది. ఆ జగన్నాథంగాడి పాలేరు నాలుగంటే మనవాడు రెండన్నాడు తప్పేముంది?

సుశీ:- ఈ తగాదాలు ఊరికినే పోతయ్యా బాబాయి?

రాఘు:- ఆ...ఏమిటి వాడుచేసి చచ్చేది.

నర:- వాడు తలుచుకుంటే ఏదైనా చేయగల సమర్థుడు. ఈ పడిన నిప్పుకణాలు ఊరికినే ఆరతయ్యట్రా? (యింతలో సత్యం వస్తాడు. వయస్సు 24 సంవత్సరాలుంటయి. పైజమా, లాల్చి, రిష్టువాచీ కాళ్లకు సాదా చెప్పులు)

సత్యం:- ఎప్పుడొచ్చావు మావయ్యా కొండపగ్గరనుండి?

రాఘు:- రాత్రేవచ్చానురా. అబ్బాయి నువ్వు రాలేదేరా?

సుశీ:- ఆయనగారికి దేవుడు లేడంట బాబాయి.

సత్యం:- సుశీలకు దేవుడున్నాడా? నువ్వు నిజంచెప్పు రాఘు వయ్య మావా? (చిరునవ్వుతో)

రాఘు:- (నవ్వుతూ) యింట్లో దేవుడుండగా మరొక దేవు డెందుకురా సత్యం?

నర:- (అర్థంకాక) యింట్లో దేవుడెవర్రా!

రాఘు:- (చమత్కారంగా) యింకా వేరే దేముడెందుకే మన సత్యం వుండగాను.

సుశీ:- (సిగ్గుతో) పో! బాబాయి. నీదంత చెతురు. (అంత నవ్వుతాను)

సత్యం:- చతురేమిటీమావా! నాకన్నా మించిన...

నర:- ఆ...మీ పను లెంతవరకొచ్చినైరా సత్యం

సత్యం:- చాలావరకైనట్లే. రేపు రాత్రికి మన శివాలయం దగ్గర ఒక నాటక ప్రోగ్రాం ఏర్పాటుచేశాము. మీ రంతా రావాలి.

రాఘు:- అలాగే వస్తాంలేరా. ఒరేయ్ సత్యం నువ్వు వచ్చి నాకనే యీ పంచాయితీ పరిపాలనకాస్త బాగుపడింది

అదివరకు ఈ ఊరుని గురించి ఒక్క గాడిదకొడుకు పట్టించుకొన్నాడట్రా!

సుశీ:- (వెటకారంగా) ఆ... పట్టించుకొంటున్నాడు బాబా యి మీ అల్లుడు

రాఘు:- (అర్థంకాక) ఏమిటీ!

సుశీ:- కంటినిండా బురద (అంతానవ్వుతాను) దొరగారల్లే రోజుకొక జతగుడ్డలు పాడుజేస్తును.

నర:- (చిరునవ్వుతో) సత్యం నువ్వు ఎంత పట్నంలో చదువు కున్నా మా సుశీల నీకంటే మాటల్లో తీసిపోతుంద టయ్యా!

సత్యం:- అందుకనే ముక్కూ మొహం ముడతలపడ్డ ముసలాడి కిచ్చి చేస్తే అమ్మాయితిక్క కుదిరేది.

సుశీ;- (గారాబంగా) చూడునాన్నా?

సత్యం:- సుశీ...కాసిని మంచినీళ్ళు తెచ్చిపెట్టు.

సుశీ:- ఆ... తెస్తా పాపం (తాగుదువుగాని వుండు.

నర:- పోయిరామ్మా (నవ్వుతారు సుశీలవెళ్లింది)

సత్యం:- రేపు మీారు తప్పకరావాలి మామయ్యా?

రాఘు:- అట్లాగే వస్తాంలేరా.

నర:- యిప్పుడు ఎంతడబ్బు వసూలు చేశార్రా!

సత్యం:- యిప్పటికి పదివేలు దాదాపు వసూలైయింది. నాలుగు వేల జనాభావున్న ఈఊరికి ఒక స్కూలుగాని, హాస్ప టలుగాని పదిమందీచేరి చదువుకొనేందుకు లైబ్రరీగాని లేవా? యివన్నీ కట్టించాలంటే కనీసం యిరవై వేలన్నా కావాలి,

రాఘు:—యిరవై వేలే (ఆశ్చర్యంగా) అంతడబ్బువసూలవ్వద్రా
నర:— ఎందుకాదూ! నలుగురూ నాలుగుచేతులేస్తే ముప్పై నలభై వేలవరకూ తేలిగ్గా వసూలౌతుంది,
సత్యం:— ఊళ్లో కామయ్య జగన్నాథం లాంటి ఒకళ్ళిద్దరు యివ్వకపోతే మాత్రం మీలాంటివాళ్ళు మాకుఅండగా వుంటే అంతేచాలు మావా?
రాఘు:— జగన్నాథం ఏమన్నాడురా?
సత్యం:— ఏమంటాడు చదువుకునేవాళ్ళకు స్కూళ్ళేనా? చచ్చిన వాళ్ళకు సమాధులుకూడా కట్టిస్తారా? అన్నాడు. యిక ఆ కామయ్య మందుల దుకాణాలెందుకోయ్ మన ఊళ్ళో? అవి పెట్టినదగ్గరనుండీ మంచివాళ్ళకు కూడా మరనాడే మహావ్యాధులు పుట్టుకొస్తాయి అన్నాడు.
రాఘు:— యిచ్చిన డబ్బుతో ఒకడికి సమాధి రెండవ వాడికి శ్రార్ధం చేయిస్తా ననకపోయావా— మెతుకుపోతే బ్రతుకు పోతుందనే యిలాంటి గాడిదకొడుకు లుండబట్టే ఈ ఊరి కీగతిపట్టింది.
నర— (అసంతృప్తిగా) అదేమిటిరా రాఘవయ్యా, వాళ్ళ కిష్టమైతే యిస్తారు, లేకపోతే లేదు. అందుకని వాళ్ళను తిట్టడం ఏంమర్యాదరా ?
రాఘు— చాల్లే ఊరుకోవే నరసయ్యన్నా. వాళ్ళుచేసి చచ్చేది లేకపోగా. సమాధులు కట్టిస్తారా? అంటే? తల్లి శిగ్గొయ్యా ! దానర్ధమేమిటో ?
సత్యం— వాళ్ళన్నారని మనప్రయత్నాల్ని మానుకుంటామా ?

రాఘు— ఆం ల్లేరా, వెనకటికో ముసలమ్మ, నాకోడి నానిప్పూ లేకపోతే ఈఊరు తెల్లవారదంటట పిల్లిద్దరూ యివ్వక పోతే మునిగిపోములే ఏదో యెద్దుముడ్డి పొడుచుకునే మాకు ఇవన్నీ తెలిసి చావక కాని, లేకపోతే ఈఊరి కిలాంటి గతిపట్టేదా?

సత్యం;— తెలుసుకోవాలి మావయ్యా? రేపు రాత్రికి ఈగ్రామ పునరుద్ధరణ సహాయంకోసమే పట్నంనుండి నాటకాలు ఆడేవాళ్లను పిలిపిస్తున్నాను మీరు తప్పక రావాలి.

రాఘు:—నువ్వు ఇన్నిసార్లు చెప్పాలా! నడింటోకెళ్లి రా! వస్తాంలే (సత్యం లోపలకెళ్లిపోతాడు.)

నర;— బజారుకొస్తావట్రా రాఘువయ్యా,

రాఘు— దేనికి?

నర— నాకు ఆకరణంగారింటిదగ్గర పనుంది వెళ్లిరావాలి. (లేస్తాడు)

రాఘు— పద నాకూఆబల్లె కాశ్యా—ణాదగ్గరపనుంది. (ఇద్దరూ వెళుతూ వుంటారు) యిదిగో నరసన్నయ్యా, నత్యం చాలా తెలివైనవాడే, అటాంటివాడు వూరుకొకడుంటే చాలదూ.

నర:— యివ్వాళ వాడి తల్లీ దండ్రి బ్రతికివుంటే ఎంత సంతో షించేవాళ్లో రా! (విచారంగా)

రాఘు:— నిజమే పాపం! కాని...ఆ లోటు నువ్వుతీర్చావులే. పదవే నరసయన్నా. (వెళ్ళిపోతారు. సుశీలవచ్చిచూచి ఆశ్చర్యపోతుంది. యింతలో సత్యం లోపలనుండి చక చకా బయటికి వెళుతుంటాడు.)

సుశీ:— ఏమండోయ్ దొరా! ఎక్కడికీ ప్రయాణం (బిగ్గరగా)

సత్యం:— వూళ్లోకండి దొరసానిగారూ! (ఎగతాళిగా)

సుశీ:— తెల్లవారేటప్పటికి మీరు కాఫీలు, ఉప్మాలు మెక్కి— కలోజోగాంఅంటూ వూరంట తిరుగుతుంటే మీ కోసం ఎంతవరకని తిండీ తినకుండా వుండేది?

సత్యం:— నిన్ను ఎవరు తినవద్దన్నారు?

సుశీ:— మీరు తినకుండా నేనా?

సత్యం:— ఏం నేను తినకపోతే నువ్వు తినకూడదా!

సుశీ:— యింకా నయం. నలుగురూ ఏమనుకుంటారు?

సత్యం:— అయ్య[illegible]రె నెండ[illegible]ట్టి అమ్మగారు భోంచేశారనుకుంటారు.

సుశీ:— మీ పరిహాసాల కేంగాని లే పదండి తిండితిని వెళ్ళుదురు గాని.

సత్యం:— యిదిగో సుశీ. నన్ను చేసికి ప్రాణం తీస్తావుగాని నాకు ఆకలిగా లేదబ్బా!

సుశీ:— (ఎగతాళిగా) ఎట్లా వుంటుందబ్బా! తినేది అత్తవారింటిదగ్గర అరణమయ్యె.

సత్యం:— నీకంత కష్టంగా వుంటే నా పెట్టె బెడ్డింగు సర్దు. నేను పట్నం వెళ్లిపోతాను.

సుశీ:— (దిగులుగా) యిప్పుడు నేను యేమన్నానని?

సత్యం:— మీ నాన్నగారి యిల్లంతా గుల్లచేసి తింటున్నా డనటంలా?

సుశీ:— నే నన్నదాంట్లో అదా అర్థం? (కన్నీళ్లుపెట్టుకొంట)

సత్యం:— అర్థం యేదైతేమట్టుకు నాకేంగావాలి. నే నీరాత్రికి

పట్నం వెళ్ళిపోతాను. (నటిస్తు)

సుశీ:- అయ్యో! మిమ్ము తెలియక నాన్ను. నేను తెలియకన్నాను

సత్యం:- (కోపం నటిస్తు) నేను తెలియకే వున్నాను.

సుశీ:- (ఏడుస్తు) నన్నుకూడా మీ వెంట తీసుకెళ్లండి.

సత్యం:- నాకేం మడులా! మాన్యాలా! నేను నీకు అరణం పెట్ట గలనా? అందలాలు ఎక్కించగలనా?

సుశీ:- అయితే నన్ను చంపేసి మరీ వెళ్లండి.

సత్యం:- (చాటుగా తిరిగి ముసిముసినవ్వులు నవ్వుతూ) నిన్ను చంపితే నన్ను జైల్లో వేయటానికా?

సుశీ:- (ఏడుస్తు) మరి మిమ్మల్ని విడచి నే నెక్కడుండేది?

సత్యం:- (నిర్లక్ష్యంగా) ఏమో నాకేం తెలుసు?

సుశీ:- (విచారంగా) పోనీ మీకు అంత బరువైతే నేనే దేని క్రిందనన్నా పడి చస్తాలెండి.

సత్యం:- (నవ్వుతూ తిరిగి) నీకు పుణ్యముంటుందిగాని ఆపని మాత్రం చేయకు

సుశీ:- (బెదిరిస్తు) మీకూ బరువైనాక నే నెందుకు బ్రతకాలి?

సత్యం:- (బుజ్జగిస్తు) సుశీ ఏదో ఎగతాళికన్నాలే? ఊరుకుందూ

సుశీ:- (పలుకదు)

సత్యం:- సుశీ...నాపైన కోపం వచ్చిందా! (బ్రతిమాలుతూ)

సుశీ:- (ముఖం త్రిప్పుకొని) కోపం, తాపం రావటానికి నే నెవరనీ? (వెళ్లబోతుంది పట్టుకొని)

సత్యం:- అరే! నిజంగా నే కోపమొచ్చిందే! ఆడవారికి కోపం ముక్కుమీద, ఏడుపు కళ్లలోను పెట్టారు,

సుశీ:- (కోపంగా) పెడితే పెట్టార్లే.

సత్యం:- సుశీ...(బతిమాలుతూ)
సుశీ:- ఇక మీరు నాతో మాట్లాడకండి (విదిలిస్తు)
సత్యం:- అదేమిటి? యింతలోనే ఆజన్మవిరోధివై పోయావు? (ఆశ్చర్యముగా)
సుశీ:- లేకపోతే మీరు...
సత్యం:- (నవ్వి) పట్నం వెళతా నన్నాననా! పట్నం లో ఏముంది? యిదిగో! నిన్ను విడిచిపెట్టి వెళ్లనుగా.
సుశీ:- తిండీ తిప్పలు లేకుండా తిరిగితే ఆరోగ్యం చెడిపోతే.
సత్యం:- (నవ్వి) వోహో!అదా!యిదిగో! నువ్వు లెక్కపెడుతూ వుండు. పదినిముషాల్లో వచ్చేస్తాను. ఓ మైడియర్ సుశీ నిన్ను కష్టపెట్టటం నాకుమాత్రం యిష్టమా?
సుశీ:- అయిన ఆలశ్యం చాలుగాని యిప్పుడన్నా వెళ్ళి ఆ రాచకార్యం చక్కపెట్టుకురండి.
సత్యం:- ఆల్ రైట్ బ్రతికాను. (వెళ్ళబోయాడు. యింతలో జగన్నాధరావు కుమార్తె శ్యామల వస్తుంది. వయస్సు 15 సంవత్సరాలుంటాయి. క్రొత్తచీర, క్రొత్తజాకెట్టు తలదువ్వించుకోటానికి కొన్నిమల్లెపూలు ఒళ్లోపోసు కొని వస్తుంది.)
శ్యామ:- (వస్తు) ఏమిటన్నయ్యా వదిన పోట్లాడుతుంది.
సత్యం:- (నవ్వి) వదినలు పోట్లాడక మాట్లాడతారా? నన్ను తన సమిటచెంగుకు పెట్టికట్టివేస్తాను. కదలకుండా నాదగ్గర కూర్చోపెట్టాయ్యా అంటుంది.
శ్యామ:- (నవ్వి) ఏం వదిన మా అన్నయ్యను కొరుక్కుతినే ట్లున్నావే.

ఆ! కొబ్బరిబెల్లమని (అంతా నవ్వుతారు. సత్యం బయటకు వెళ్లిపోతాడు.)
వదినా! ఈ పూలుపెట్టి జడవేస్తావా?
(చిరునవ్వుతో) వంకెల జడేనా?
అబ్బ! పోమ్మా! నీకెప్పుడూ ఎగతాళీ.
అదేం వయ్యారమే. యిప్పుడే వయ్యారము వలక బోయ్యకూ మాఅన్నయ్య వచ్చిందాకా కాస్తదాయి నేను యింటికి వెళ్ళిపోతున్నాలే!
ఎందుకే ఈసింగారం? మాఅన్నయ్య వస్తున్నాడనేనా, (సిగ్గుతో తలవంచుకొని అదోలా మాస్తుంది) నేనింటికి వెళ్ళాలమ్మా!
(నవ్వుతూ) నాదగ్గరదాచినా మాఅన్నయ్య దగ్గర దాయ లేవుగా! రానీ చెప్తాను.
(కోపాన్ని అభినయిస్తు) పోమ్మా! నీకెప్పుడూ ఒకటే చెతురు. (వెళ్ళబోతుంది. వాకిట్లో కాలు పెట్టగానేచంద్రం హుషారుగా లోపలికొస్తుంటాడు. యిద్దరూ వాకిట్లో ఢీ కొంటారు. ఈసంఘటనకు శ్యామల ఒడిలోని పూలన్నీ చెయిజారి చంద్రం పాదాలమీదపడి చెదరిపోతయి, చంద్రం ప్రేమ పూర్వక మైన చూపులు శ్యామలను చక్కలిగింతలు పెట్టినట్లుగా చేస్తయి. శ్యామల సిగ్గు భయాలతో తలవంచుకుంటుంది. ఆకస్మికంగా యిద్దరిచూపులూ కలుస్తాయి చిరునవ్వులు పెదాలమీద నృత్యం చేస్తున్నాయి యిద్దరూ ఒక్క సారేవంగి ఆపూలు ఏరుకోబోతారు. యిద్దరితలలూ ఢీ

కొంటాయి. "అబ్బా" అంటూ యిద్దరూ లేస్తారు. శ్యా
మలకు సిగ్గూకోపం వస్తాయి. అక్కడనుండి దూరంగా
వెళ్ళినిలబడుతుంది. ఒకచేతిలో కొండదగ్గర గెలుచుకొ
చ్చిన వెండికప్పు గంటలు కట్టిన్నా చంద్రకోల వుంటా
యి. సుశీల యిదిచూచి నవ్వుకుంటూ లోపలకెళ్ళిపో
తుంది. సుశీల లేకపోవటం చూచి శ్యామల కంగారుపడి
లోపలకు పారిపోబోతుంది. చంద్రం శ్యామలను పట్టుకో
బోతాడు. దొరకకుండా తప్పించుకుంటుంది కాని శ్యామల
దారికడ్డంగా చంద్రం నిలబడి అంతవరకు ఏరిన పువ్వులు
యివ్వబోతాడు శ్యామల సిగ్గు భయాలతో)

శ్యామ:- నాకొద్దుపో! (దూరంగా జరుగుతుంది చంద్రం నవ్వు
తాడు) దారికడ్డంగా లే వెళ్ళాలి!

చంద్ర:- వదిలి పెట్టను పారిపోతావేం?

శ్యామ:- పారిపోక నీప్రక్కన కూర్చుంటాలే పాపం!

చంద్ర:- ఎప్పుడైనాతప్పదుగా!

శ్యామ:-(నవ్వునణచుకొంటూ) అప్పుడుకూర్చుంటాలే!
దారికడ్డంలే నేనువెళ్ళాలి మళ్ళీ సుశీలవస్తుంది.

చంద్ర:-(నవ్వుతూ) వస్తే నేం?

శ్యామ-ఏమనుకుంటుంది; (భయంగా)

చంద్రం-మొగుడూపెళ్ళాలనుకొంటుంది,

శ్యామ-(కంగారుగా) సంతోషించాన్లే!

చంద్రం-సమ్మతించాంలే! (నవ్వుతాడు)

శ్యామ-దారివదలిపెట్టు.(కోపం నటిస్తు)

చంద్రం-పారిపోనని ఒట్టుపెట్టు (పట్టుపడుతూ)

శ్యామ–అబ్బా వదలండీ! (జాలిగా)
చంద్రం–అబ్బ! చెప్పుపెట్టండీ! (ఎగతాళిగా)
శ్యామ–సరే వెళ్ళనీ! (కృత్రిమంగా)
చంద్రం–సరేవిడిచానులే! (చిరునవ్వుతో)
శ్యామ–(దూరంగాపోయి నుంచుంటుంది. చంద్రం మెల్లిగా వెళ్ళి వెనక నిలబడతాడు) కళ్ళుమూసుకుని నడవటం మానుకోవాలి!
చంద్రం–అదేనువ్వు నేర్పుకోవాలి! (నవ్వుతూ)
శ్యామ–ఆ...నేర్చుకున్నాను. యికమీ యింటికి రాకూడదని (కోపం నటిస్తు)
చంద్రం–(మృదువుగా) నామీద కోపంవచ్చిందా!
శ్యామ–(బెట్టుగా) నన్ను, నలుగురిలో (మధ్యలో)
చంద్రం–పెళ్ళిచేసుకుందామనుకొన్నాను. కాని మీనాన్న చెయ్యనందే నేనే చేస్తాను.
శ్యామ–(నవ్వుతూ) ఎప్పుడో చేస్తాడు కర్రతీసుకొని. (తప్పించుకుని కిలకిలా నవ్వుతూ పారిపోతుంది లోపలికి.)
చంద్రం–(నిస్సహాయుడిలా బతిమాలుతూ) శ్యామలా! యివిగో శ్యామలా! ఒక్కమాట, (వెళ్ళిపోయింది చంద్రంనోటితో ఏదో ఈలపాటపాడుతూ వచ్చి పట్టిల్యా చంద్రాకోలా అక్కడపడేస్తాడు. యింతలో సుశీల శ్యామల తిరిగివస్తారు శ్యామల వెనకనిలబడి దొంగచూపులు చూస్తుంది. సుశీల కోపం నటిస్తుంది)
సుశీ– ఏమిటన్నాయి యిది?
చంద్ర:–(ఆశ్చర్యముగా) ఏమిటి?

సుశీ:-షావుకారుగారమ్మాయిని పెళ్ళిచేసుకుంటానన్నావటగా
చంద్ర:-(తెలియనట్లు) అబ్బే! ఆ అమ్మాయేనన్ను చేసుకుంటా నంటుంది.
శ్యామ:-అబ్బా పో! వదినా! (యింతలో నరసయ్యా వస్తాడు అంతా తేలు కుట్టిన దొంగల్లా వూరుకుంటారు)
చంద్ర:-యీ వెండికప్పు తీసుకు వెళ్లి బీరువాలో పెట్టమ్మాయి (యిస్తాడు)
సుశీ:- నాన్నా నాన్నా అన్నయ్య కొండదగ్గర గెలుచుకువచ్చిన వెండికప్పు యిదుగో!
నర:- (నవ్వుతూ) అది అన్నయ్య గెలుచుకొచ్చింది కాదమ్మా మనయింటపుట్టినఎద్దు గెలుచుకొచ్చింది.(కూర్చుంటూ) ఎప్పుడొచ్చావురా?
చంద్ర:-యిప్పుడేనాన్నా (యింతలో రాఘవయ్య పెద్ద పెద్దగా అరుస్తూ వస్తాడు బయటనుండి)
రాఘ:- తల్లిసిగ్గోయ్య, ఓడిపోయినందుకు ముండలల్లే మూలకూర్చోక సిగ్గులేక శివాలేస్తున్నాడు.
నర:- ఎవర్రా, ఎవరూ?
రాఘ:- యింకెవడు చచ్చాడే! ఆజగన్నాధంగాడే! (శ్యామలను చూచి నాలుక కొరుక్కుంటాడు శ్యామల మొఖం నల్లబడుతుంది, గబ గబా వెళ్ళిపోతుంది.) తల్లి సిగగొయ్య ఎంతబుద్ధితక్కువపనిచేశానే నరసయ్యన్నా
చంద్ర:-(కోపంతో లోపలకు వెళతాడు.)
సుశీ:- అన్నయ్యా. అన్నయ్యా (అంటూ సుశీల వెళుతుంది అంతా ఆశ్చర్యముగా చూస్తుంటారు) [తెర]

రైతు బిడ్డలు

రెండవరంగం

-:[తెర]:-

సీను- (అది జగన్నాధరావు మేడ మేడముందు వరండావోలు హాలులో ఒక పడకకుర్చీ రెండు సాదాకుర్చీలు. ఒక పొడుగుపాటి బెంచీబల్ల సింహద్వారపు చెక్కపైన కొన్ని బొమ్మలు, రెండుమూడు కాగితాల పూలచెట్లూ వుంటాయి. తెర లేవకముందే జగన్నాధరావు బయటనుండి వస్తూ భయంకరముగా అరుస్తూ వుంటాడు)

జగ- గెలిచారు లేవోయ్ ముండమోపులు అడ్డమైన గడ్డితిని ఎట్లాగైతేనేం? ఔనని పించుకున్నార్లే.

ఒకగొంతు-ఆయెడ్లను చూచుకొని ఆయన భూమ్మీద ఆగేట ట్టున్నాడా దొరా! యింతజరిగినాక రోషం లేనివాడు గూడా కత్తెట్టుకుని పొడుచుకుని చత్తాడే! మీరెట్టా భరించారంటా?

జగ:- (కటువుగా) యిల్లలకగానే పండగైయిందట్రా. ముందుంది ముసళ్ళపండిగ.

ఒకగొంతు:-దొరా! దొరా! ఆడిముతావాళ్లువత్తున్నారు. ఊరుకొండి. (తెరలో పెద్దగానవ్వులు మాటలు వినుపిస్తయి)

ఒకడు:-నూరుగద్దల్నితిన్న రాబంధు ఒక్కగాలిపెట్టుకు చచ్చిందని) మనవాడు చంద్రం వీడికితగిన బుద్ధిచెప్పిపంపాడ్రా! (జగన్నాధరావు చమటలుకమ్మిన ముఖంతో లోపలికి వస్తాడు, బయట)

రెండవవాడు:-(పెద్దగానవ్వి) బుద్ధిచెప్పటమేమిటి. నీమొఖం ఒక్కదెబ్బతో నషాళానికంటింది. లేకపోతే ఈఅక్కు పక్షికి ఎడ్లపంనాలేమిట్రా?

ఒకడు:- బాగాచెప్పావు! (పెద్దగానవ్వులు. జగన్నాధరావు

ముఖం ఎర్రపడి కోపంతో నిప్పులురాలుతున్నట్లుంటుంది ఆవేశంతో వెళ్లి రొప్పుతూ కుర్చీలోకూలబడతాడు, వయస్సు 49 సంవత్సరాలుంటాయి. నల్లగా, బొద్దుగా వుంటాడు. కోరమీసం? చేతిలో వెండిపన్నుకర్ర, క్రూరత్వం ముఖంలో ప్రతిపలిస్తూ వుంటుంది. మెడకు చుట్టుకున్న కండువా? తీసికుర్చీమీద విసురుగా పడేసి జారగిల పడ్డాడు)

జగ:- (పెద్దగా) అమ్మాయ్. శ్యామలా! (పెద్దగా) శ్యామలా (కొద్దిసేపు ఆగి) ఎక్కడచచ్చావే!

శ్యామ:- (లోపలనుండి) ఆ...వస్తున్నా నాన్నా.

జగ:- (విసురుకుంటూ) వట్టిచేతులతో దేనికే? కాసిని మంచి నీళ్లు పట్టుకురా!

శ్యామ:- (లోపలనుండే) అలాగేనాన్నా. (యింతలో కామయ్య వస్తాడు. ఎత్తుగా బక్కపలచగా వుంటాడు. క్షౌరం అంతకుముందే చేయించి నట్లున్నాడు. మీసాలు పూర్తిగా తీసివేశాడు. కట్టుపంచ శీలమండల వరకూ వుంది. లాల్చీ-చంకలోసన్నని ముల్లుకర్ర-మెల్లగా చీమ చావనట్లుగా నడుస్తాడు సన్నని పుగాకు చుట్ట చుట్టు కుంటూ నీటుగా వచ్చాడు.)

జగ:- రారా! కామయ్యా! రా!

కామ:- (ఒకసారి జగన్నాధరావుని చూచి నవ్వుతూ వెళ్లి కుర్చీలో కూర్చుంటాడు. ముల్లు కర్ర ప్రక్కన పెట్టి నిశబ్దంగా)

జగ:- (కోపంతో) విన్నావట్రా! ఊళ్లోవాళ్ళు చేస్తున్న అల్లరి

కామః- (నెమ్మదిగా) విన్నాను. (చుట్ట వెలిగించుచూ)

జగః- వాళ్ళకు పట్టపగ్గా ల్లేకుండా వున్నాయిరా?

కామః- ఎన్నాళ్ళేం? ఈగాడిదరుపులకు అంతకంగారు పడతా వేం? నేననగూడదు. గాని, వాళ్ళు చేయ గలిగిందంతా చేశారు. యిక మన వంతు వచ్చింది.

జగ- (నిరుత్సాహంగా) మనం ఏం చేయగలంరా ?

కామ- (విమర్శ నవ్వు నవ్వి)పిట్ట మనచేతిలో పడిందిగా యిక ఈ శిఖండి చేత ఏదైనా ఆడిస్తాను.

జగ- ఏంచేస్తావురా ? ఆ రంగారావుగా ఏం చేసిసస్తాడు ? దరిద్రుడు. వాడికి మొన్న అనవసరంగా వెయ్యి రూపాయలు యిప్పించావు.

కామః- మొన్న వెయ్యి రూపాయలతో తృప్తి పడాల! యివ్వాళ మళ్ళా నాలుగు వందల కోసం వచ్చాడు.

జగః- ఎక్కడ పోసి పెట్టి వున్నాయి. ఈ గాడిదలకు అడిగి నప్పుడల్లా అందివ్వడానికి! యిప్పటికి జరిగిన అప్రతిష్ట చాలదనా?

కామః- నేననగూడదుగాని ఆ అభిమానం నాకుమాత్రం లేదంటరా! మీకెందుకు నే చెప్పినట్లు చేయండి. వాడి నెత్తి వాడి చేతులతోనే పగలగొట్టిస్తాను.

జగః- ఏం పగలగొట్టిస్తావో! యిప్పటికే వూళ్ళో తలెత్తుకో లేక చస్తున్నాం, (యింతలో శ్యామల వచ్చింది మంచి నీళ్ళగ్లాసుతో జగన్నాధరావు మంచినీళ్ళు త్రాగుతుంటాడు. శ్యామల కామయ్యనుచూచి బిత్తురుపోయింది. కామయ్య ఎదో నిగూఢమైన నవ్వునవ్వాడు. శ్యామల

ప్రక్కకుతొలగిపోయింది. ఇంతలో రంగారావు బయట నుండి వచ్చాడు.

రంగా:- బాబాయి! కామయ్య బాబాయి!

కామ:- అదుగో వచ్చాడు. పిలవమంటరా?

జగ:- (పలుకడు. ఆలోచిస్తూవుంటాడు.)

కామ:- రా!రా! రంగారావు! రా! బయటనుంచున్నా వేంరా (రగారావు లోపలకొస్తాడు.)

జగ:- (కోపాన్ని దిగమ్రింగి) రావయ్యా రంగారావు. అలా పరాయివాడికిమల్లే బయట నిలబడ్డా వేం!

కామ:- ఓరి వెఱివితక్కువ పెద్దమ్మా! నేననగూడదు గాని ఎట్లా బ్రతుకుతావురా? యింత సిగ్గయితే!

రంగా:- అదిగాదు బాబాయి (మధ్యలో)

కామ:- నీ అవస్థ నాకు మాత్రం తెలియద ట్రా! (నవ్వి) నేనన గూడదుగాని నీ దంతా నీ తాతా పోలికరా. మీ తాతమట్టుకు మీ తాత. వెయ్యితరాలు మారినాఒక్కడు ఆలాంటివాడు దొరుకుతాడ్రా! ఎం మర్యాదా! ఎంత వినయం, అరే! ఎదటి వాడికి నొప్పి తగలనిచ్చేవాడా!

జగ:- (విషపు నవ్వుతో) వాళ్ళ తాత గౌరవాన్ని రంగారావే నిలబెట్టాలి.

కామ:- (నవ్వి) బాగా జెప్పారు. ఈ ఊళ్లో యిందరు కుర్రాళ్ళున్నారు. వాళ్ళలాగా అడ్డగాడిదల్లే ప్రతి దాంట్లో పెద్దరికం పుచ్చుకోగా మనం ఎప్పుడన్నా చూచామా! కలిగిన వరకు కలో గంజో త్రాగి వాడి పనేమిటో వాడేమిటో! నేననగూడదు గాని అసలు వీడంటూ

ఒకడు ఊళ్ళో వున్నాడని ఎవరన్నా ఎరుగుదురా?

జగ:- మంచి వాడనుపించుకోవటం కష్టం చెడు వాడనుపించుకోవటాని కేంరా! క్షణం సేపు పట్టదు.

రంగా:-(సిగ్గుపడుతూ) అదంతా యిప్పుడెందుకు బాబాయి.

కామ:-(నవ్వి) నీకక్కరలేకపోయినా మాకు కావాలి గదరా! నేననగూడదుగాని. మొన్న షాహుకారుగారు నువ్వు వెయ్యి రూపాయలు కావాలి అనగానే ఎందుకిచ్చావురా! అదంతా నీ మంచితనమేరా! పెద్దమ్మా!

రంగా:-నేను వెళ్ళాలి బాబాయి త్వరగా!

కామ:-(నిట్టూర్చినట్లు నటించి) నేననగూడదుగాని నిక్షేపం లాంటి రైతుబిడ్డవు. నువ్వతిన్నంతతిని యితర్లకింత పెట్టవలసినవాడవు నే చెప్పకూడదుకాని ఎంత ఆస్థివుంటే నేం ఎంత యోగ్యతా మంచితనం వుంటేనేం అనుభవించే దారిలేక పోయినాక.

జగ:- అదేంటయ్యా అలా అంటావు?

కామ:-(నిట్టూర్చి) ఏమైతే నేంలెండి! కడుపు చింపుకుంటే కాళ్ళ మీద పడుతుంది నేననగూడదు గాని నాకొడుకున్నాడు ఎన్నడన్నా "నాన్నా" అన్న పాపాన పోతాడండీ వాణ్ణతగలెయ్యా! ఏమాటకామాటే చెప్పాలి నేను కనపడ్డానంటే బాబాయి, బాబాయి అంటూ పెనవేసుక తిరుగుతాడు.

జగ:- రంగారావుకు యిబ్బంది వచ్చిందంటే మొన్న వెయ్యి రూపాయలు నా ప్రాణంతీసి పట్టుకెళ్లియిస్తివిగా.

రంగా:-ఆవేళ నా పరువు దక్కించావే బాబాయి.

కామ:-మరింక మేము బ్రతికెందుకురా! నేననకూడదు గాని, యిన్నాళ్ళమాత్రం దక్కించే వాణ్ణి గాదూ! కాని...

రంగా:-(ఆతృతగా) ఏం జరిగింది బాబాయి చెప్పు.

కామ:-చెప్పటాని కేముందిరా! మొన్న నేను నీకుడబ్బు యిప్పించి నట్లు మీనాన్నా అన్నయ్యవాళ్ళకు తెలిసింది.

రంగా:-ఎట్లా తెలిసింది?

జగ:- అదే ఆశ్చర్యంగా వుంది.

కామ:-నేననకూడదు గాని, మీనాన్న అన్న మా షాహు కార్నినన్నూ అడ్డమైన బూతులు కూశారట.

రంగా:-ఎవరి దగ్గరా!

జగ:- ఎవరిదగ్గరైతేం! పిల్లనిచ్చినా్న డబ్బిచ్చినా్న పగకొని తెచ్చు కోమన్నారు. అంతటితో ఆగారా! ఎన్ని మాటలన్నారు. ఛీ. ఛీ. పోనివ్వండి ఎవరి కర్మవాళ్ళది.

కామ:-నీకు ఆస్థిలో దమ్మిడీ భాగం లేదట?

రంగా:-ఎవరంటారు,(కోపంగా) ఆమాట!

కామ:-నేననకూడదు గాని, ఎవరో అంటే మనకు ఈచింతెందు కురా, మీనాన్నే అన్నాడట! నాకు తెలియకడుగు తాను, యిక్కడ పొలం అమ్మి అక్కడ కొనంగానే స్వార్జితం అవుతుందట్రా?

రంగా:-(ఉద్రేకంతో) యిదంతా తన స్వార్జితం అయితే మా తాత సంపాదించిన ఎనిమిదెకరాల కొంప్రేమయింది?

కామ:-(నవ్వు) నన్నడుగుతావేరా! తెలివి తక్కువ సన్యాసి. నేననకూడదుగాని, నీకంత ధైర్యం వుంటే ఈఅప్పులూ సప్పులూ చెయ్యటం దేనికి? కాస్త గట్టిగా బ్రతికే

షావుకార్ని నన్నూ బూతులు కూయించటం దేనికిరా?
అంతమందికి వుండగా నీకు లేకపోయిందా?

జగ:- అలా చేస్తే ఎవ్వరికి ఏ భాధావుండదు, అలా చెయ్య రాదటయ్యా రంగా తావు?

రంగా:-చేయటానికేంగాని... అంతమంది గుంపు ఇంట్లో తినే వాళ్ళుండటం వలన ఏ సంవత్సరం అవేజు ఆసంవత్స రం ఇంటిక్రిందే సరిపోతుంది.

కామ:-(నెమ్మదిగా) అదేంట్రా సన్యాసి, అట్లామాట్లాడుతావు మీనాన్న పదివేల రూపాయలు నిలువచేసి నట్లుగా నాకు తెలుసు, నేననగూడదు గాని, మొన్నమీచెల్లి లికి వెయ్యి రూపాయలు పెట్టి చంద్రహారం చేయించా డట కదరా?

రంగా:-ఏమో నాకేం తెలుసే బాబాయి.

జగ:- అవన్నీ ఆ అబ్బాయి నడిగితే అతనేం చెపుతాడు? (నవ్వుతాడు)

కామ:-ఓరి పెద్దమ్మా! యింట్లో ఏం జరుగుతుందో తెలియక పోతే నువ్వెందుకురా! అక్కడ

జగ:- (నవ్వి) ఎక్కడన్నా ఒకమ్మాయిని చూచి పెళ్లి చేయి. అప్పుడే అన్ని ఆరాలు తీస్తూ యింటిపట్టున వుంటాడు.

కామ:-అంతవరదాకా ఆ ఆస్థివుంటుందా అని? నేననగూడదు గాని నాకు నమ్మకం లేదు?

జగ:- అదేమిటయ్యా? కాస్తా, కూస్తా పదెకరాల కొండ్రా! నిక్షేపంలాంటి భూమి, ఎకరానికి 25 బస్తాల వరకూ పండే మాగానయ్యే, ఎందరు తింటే తరుగుతుంది?

కామః—నేననగూడదుగాని, నాకు తెలిసినంతవరకు వీళ్ళనాన్న పెట్టే ఖర్చు చూస్తే నాకు గుండె పగిలి చస్తానేమో, ననిపిస్తుంది

జగ:— వాళ్ళింట్లో అంత విపరీతపు ఖర్చులేమున్నవి?

కామః—వీడి బావకు అయిదారు వేలు పోసి పట్నంలో చదువు చెప్పించాడా? ఆదిక్క—మాలినంప్లకోసం సంవత్సరానికి రెండు వేలు ఖర్చు పెడుతున్నాడా! మన మంతా చెప్పినా వినకుండా కూతురు అయిదు రోజులు పెళ్ళి చేశాడా? అల్లుడికి కట్నంక్రింద రెండెకరాల నిక్షేపం లాంటి మాగాని చదివించాడా? వీడి బావ ఊరిని ఉద్ద రించటానికని అడిగితే మొన్న ఆరువందలు గ్రామ పున రుద్ధరణకని దానం చేశాడా? ఎక్క—డనుండి వస్తాయ్యండి మనమేమన్న జమిందార్లమా! నే!నననగూడదుగాని నువ్వు ఎట్లాబ్రతుకుతావురా పెద్దమ్మా!

భీముః— (వస్తూ) ఏదండి ఈయన బతికేది; ఈయనబదకాలన్నా ఆళ్లు బతకనీయొద్దండి. (భీముడి వయస్సు 36 సంవత్స రాలు. నల్లగా తుమ్మమొద్దల్లే వుంటాడు. మట్టగోచీ, చేతిలో కట్లకఱ్ర. కోరమీసాలు. భయంకరంగా వుం టాడు)

కామ;— నువ్వు ఇట్లా యిల్లూ వాకిలీ అనకుండా ఊరివెంట తిరిగితే ఎట్లారా? నేననగూడదుగానీ. రేపు పెళ్ళయి పిల్లా జెల్లా వుడితే వాళ్ళకు ఎక్క—డ తెచ్చిపెడతావురా

భీముః— ఏదండి ఈయన పెట్టేది? యీయనగారికి తింటానికుం టేనా పెళ్లానికి పెట్టటానికి?

జగ:- మీరంతా జేరి ఆ అబ్బాయిని అట్లా వేధిస్తే అతనేం చేస్తాడు?

కామ:- (నవ్వి) నేననగూడదుగాని, వాడిని చెడిపోమని చెప్తున్నామా? బాగుపడమంటున్నాం.

భీము:- మీరు లక్ష చెప్పండి. ఈయనగారు వాళ్ళమాటినడని. వాళ్ళకు కడుపుమంట.

రంగా:- (కోపంతో) వాళ్ళమాటే వినాలి. ఎందుకూ ఈ చేస్తున్న ముండమోపి పని చాలకనా?

కామ:- నాకు తెలయకడుగుతాను యింతపెద్ద షాహుకారు ఒక్క దమ్మిడి ఖర్చు పెట్టడే. మీనాన్నేం దానకర్ణుడా ఊళ్లో చదువుకునే బళ్ళకూ, సన్యాసుల మఠాలకూ ధారాపాతంగా ఈ రోజుల్లో డబ్బు విరాళాలు పార వేయటానికి? నేననగూడదుగాని, యిప్పుడు నీ చెల్లెలికి చంద్రహారా లెందుకురా? షాహుకారు లాంటివాడు కన్న కూతురుకు ముక్కు పుడుక చేయించటానికి ముందూ వెనకా ఆడుతున్నాడే. యిద్దరు రామ లక్ష్మణుల్లాంటి కొడుకులుంటే నాలుగు చదువు ముక్కలు నేర్పించడం మాని, ఎక్కడో చెల్లెలు కొడుక్కు ఆరువేలు పోసి చదివించాడు- యింక ఎమిట్రా మీ నాన్న మిమ్మల్ని బాగుచేసేది?

జగ:- ఆ ఆస్థి నరసయ్య స్వార్జితం. అది అత నెలా తగల వేసుకోటానికైనా హక్కుంది.

కామ:- నీకు యింకా అప్పు కావాలంటావు? ఎవరిస్తారూ? ఎందుకిస్తారూ? ఎలాయిస్తారూ? నాకు తెలియకడుగు

తాను. నేననగూడదు గాని, నీకు ఆస్థి లేకపోతే నువ్వు యెట్లా తీరుస్తావురా?

రంగా:- బాబాయి నువ్వూ అలా పొరబడతావేం? నీకు తెలుసుగా? యిది మా తండ్రి ఆస్తో, మా తాత ఆస్తో,

భీము:- అయనికి తెలిస్తే ఆర్చేవాడా? తీర్చేవాడా? కందకు లేని దురద చామకా?

కామ:- ఓరేయ్ అబ్బాయి నేననగూడదు గాని, అసలు నీకు ముందు ఆస్థిలో భాగం వుందో? లేదో తేల్చుకోరా?

రంగా:- (ఉద్రేకంగా) చూస్తావుగా బాబాయి. కేపీపాటికల్లా వాళ్ళంతు తేలుస్తాను.

జగ:- తొందరపడితే పనులవుతయ్యా రంగారావు.

భిము:- దీపం వుండగానే యిల్లుచక్క పెట్టుకోవాలి. దీపం ఆరిం తరువాతేముంటుందండి అదంతా ఈపిచ్చిమారాజుకేం తెలుసుదండి. ఏదోఏలకు యింత తిండి తిని తిరిగే ఆయనకి.

రంగా:- వస్తా బాబాయి. వస్తా (వెళ్ళాడు రివ్వున)

కామ:- ఒరేయ్ రంగారావు. మీ నాన్న, నే ఓకప్పుడు బాగా బ్రతికాం. మమ్మల్ని బజారుపాలు చెయ్యకురా బాబూ?

భీము: దూదిలో నిప్పు పడ్డాక దూలాని కంటుకోకుండా వుంటుందా? నేననగూడదు గాని, (అంతా విరగబడి నవ్వుతారు)

జగ:- ఏం ఎత్తు వేశావయ్యా?

భిము:- తల్లిముండ మొయ్యా? ఆయన అట్టుండాడనా చూత్తా

నికి. నొప్పిలేకుండా బతికుండాళ్ల గుడ్లు దీసే బాపతు కాదండి.

కామః- అఘోరించావు లేరా? ఆకుపక్షి వెధవ. వాడు కొండకు చచ్చేటప్పుడు ఎం జెప్పాను!

జగః- ఏం జెప్పారు?

భీముః- ఏం జెప్పారేంది! ఆ వాగులో దిగబోయేటప్పుడు బండి కడ్డంపెట్టి బోల్తా కొట్టించమన్నారు.

కామః- మరి ఆ పని చేశారంట్రా? నేననగూడదుగానిచేశారా అంట?

భీముః- ఎట్టా జేయమంటారండీ? మెము బళ్లు గట్టేసరికే ఆయన ఊరుదాటి పోయె.

కామః- మిణికారులేరా? అడ్డగాడిదల్లే అడ్డెడు బియ్యపు కూడు తినటం తప్ప మీకు ఆవగింజంత తెలివి చచ్చిందిరా!

జగః- పీళ్లేక్కడింటారయ్యా మనమాట. మనుషులు చూడబోతే ఆకలి దప్పిక తేరేటట్లుంటారు.

భీముః-(కోపంతో) ఒక్కడుగులో పోయింది, ఈసారి గుండె లుంటే రమ్మనండి, బరిమీదకి, మీసంగల మొగాళ్లైతే?

కామః-వెధవ మీసం, మీసాలకేమి లోవోయ్, నేననగూడిదుగాని, రొయ్యకు లేదూ తెగ బారెడు మీసం.

జగః- (నవ్వాడు)

భీముః- (చిన్నబుచ్చుకొని) కామయ్యగారు? మీ కైయిత్తం నాదగ్గర చెప్పమాకండి రోషం తక్కువ మాటలు చెపుతా రేంది? నా బొందిలో ఊపిరుండగా ఆ చంద్రం గోరిది ఏడు చెరువులు నీళ్ళు తాగించకపోతే నా పేరు

భీమన్న గాదు.

కామ:—ఈ పేరుల కేంలేవోయ్, మేకపోతు గాంభీర్యం, అంతపర కెందుకురా! నేననగూడదుగాని, (నెమ్మదిగా) పని ఈ రాత్రి చూపించు నీ ప్రతాపం.

భీము:—(మీసందువ్వి) ఏం జేయమంటారు?

కామ:—నేననగూడదుగాని, ఆ నరసయ్య ఎడ్లకు మందు పెట్టి చంపిరా తెలుస్తుంది నీపస.

జగ:— భలే! భలే ప్లాను వేశావయ్యా, (సంతోషంతో) ఊ కానియ్యరా! అదిచేస్తే తగినంతబహుమానం తెలిసిందా!

భీము:—సరే! కానియ్యండి, యింత బతుకు బతికి యిటెనకాల జావమని, ఈ రాత్రి జూపిస్తా నా తడాఖా!

జగ:— నీ దెబ్బకు తిరుగేముందోయ్.

కామ:-ఏనుగంత మనిషివి, కాని బుద్ధిమాత్రం యీంగానీఖరీదు లేదురా! నేననగూడదుగాని, పొరపాటున వాడికి దొరికావా! మళ్లీ పునర్జన్మకూడా వుండదు!

భీము:— యియ్యాల జత్తే రేపటికి రెండు! వుండేం ఊళ్ళేలుతున్నాం యేంది! ఆమాలకొండదగ్గర జరిగినపరాభవానికి కత్తెట్టుకుని పొడుచుకు చచ్చేవాణ్ణే! ఎందుకు బతికానంటారండి? సమయం వస్తే చిన్నప్పుడు తాగిన దొంగాకు పసరుగూడా బయటికెల్లాలనే!

కామ:—అదీ చూస్తానుకదరా, నేననగూడదుగాని, ఏమంటారండీ షావుకారుగారూ!

జగ:— ఊఁ.... కానియ్యండయ్యా! మీ దెబ్బకు తిరుగేముంది! కామయ్యచెప్పినట్టు కానియ్యరా! గొంగలి పురు

గుల్లా నలిగిపోవాలి, అసరసయ్య కుటుంబం కాస్తా (పరీక్షగా జూస్తూ) అదంతా మన భీముడి శక్తిమీద ఆధారపడి వుంది.

భీము:- చూత్తారుగా దొరా? భీముడంటే వట్టి పిరికి నాయాలనుకున్నారేమో? (గంభీరంపోజు పెట్టాడు)

కామ:- (నవ్వి) ఎవరన్నార్రా! నీ తాతను నేనెరుగుదును. నీ తండ్రిని, నీ పిన్నబ్బల్ని నేనెరుగుదును. వాళ్ళెంత విశ్వాస పాత్రలూ, ఎంత ధైర్యంకలవాళ్లు! ఒకసారి ఊళ్ళోవాళ్ళు మీ పిన్నబ్బలమీద తిరగబడ్డారు. వాళ్ళయిదుగురూ కర్రలు తీసుకొని వీధిలోకొచ్చి నిలబడితే ఊళ్లో యిన్ని వేలమంది జనం కుక్కినపేనుల్లే యిళ్ళళ్లోదూరి ఊరుకున్నారనుకో! నేననగూడదుగాని, వాళ్ళు పంచపాండవుల్లా వుండేవాళ్ళురా! నువ్వుమాత్రం వాళ్ళకు వారసుడవు కావట్రా? సరే. నువ్వు రాత్రి ప్రొద్దు పోయిన తరువాతరా తెలిసిందా?

భీము:- చిత్తం తెలిసిందండి దొరా!

జగ:- యిదుగో ఈ రెండు రూపాయలూ పట్టుకెళ్లి కాశినిసీళ్లు గూడా పుచ్చుకో.

కామ:- (నవ్వి) వట్టి సారా త్రాగితేనే ధైర్యం వుంటుందంటూరా? ఒక కోడిపెట్టనుగూడ తింటే యిక ఆడుగుతా? వీడి ప్రతాపం. నేననగూడదుగాని, యివన్నీ పుచ్చుకొని ఏ కొంపలోనన్నా దూరేవు?

భీము:- (అంతా నవ్వుతారు,) కామయ్యగారి క్షేత్రం మా బాగా వుంటుందడి.

జగ;- యిదుగో ఈ రెండుగూడా తీసుకెళ్లు (యిచ్చాడు)
భీము:- చిత్తం (తీసుకుంటాడు)
కామ:- యిదుగోరోయ్. వట్టి గరుడపక్షిలాగా తిరిగి రావటం గాదు. పని కావాలి తెలిసిందా?
భీము:- చిత్తం. చూస్తారుగా!
జగ:- యిక వెళ్ళి పెందలలా దేరా? (వెళ్ళాడు దర్జాగా యిద్దరూ నవ్వుకున్నారు. యింతలో శ్యామల బయటికి వచ్చి మంచినీళ్ళగ్లాసు తీసుకెల్లుతుంది. కామయ్య శ్యామల వంక తీవ్రంగా చూస్తాడు. శ్యామల తల వంచుకొని వెళ్లిపోతుంది. జగన్నాధరావు ఆశ్చర్యంగా చూస్తాడు)
జగ:- (అనుమానంగా) ఏమిట్రా కామయ్యా అట్లాచూస్తావు?
కామ:- ఆ...ఏమీలేదు. అమ్మాయి శ్యామలను గురించే నా ఆలోచన.
జగ:- అమ్మాయిని గురించి యింతగా ఆలోచించ వలసిం దేముంది?
కామ:- నేననగూడదుగాని, అమ్మాయి విషయంలో మీరు కాస్త జాగ్రత్త తీసుకోవాలండీ. ఎంతచెడ్డా నీ కుటుం బానికి, నరసయ్య కుటుంబానికి శత సహస్రం తేడా వుందా? మీ అంతస్థు ఎక్కడా! వాళ్ల అంతస్థు ఎక్కడా? అమ్మా వాడు గుండెలు తీసిన బంటండీ.
జగ:- (అర్ధంకాక) ఎవడువాడు? ఏమిటే? చెప్పరాదటయ్యా అట్లా గ్రుడ్లప్పగించి చూస్తావు.
కామ:- నేననగూడదుగాని, చూడకుండా ఎలా చెప్పటం. అమ్మాయి ఆనరసయ్య కోడలు కాబోతుందనేవిన్నాను

జగ:- కామయ్యా (కోపంతో)

కామ:- నాకు తెలుసు. తమరి అభిమానం అందుకే చెప్పుతున్నాను. అమ్మాయిని నరసయ్యగారింటికి వెళ్ల నీయకండి.

జగ:- వాళ్లింటికి మా అమ్మాయి దేనికి వెళుతుంది!

కామ:- యింకా దేనికి వెళుతుంది? ఏదో ఆ నరసయ్య కూతురు సుశీల స్నేహంకోసం వెళుతున్నట్లుంది. (వ్యంగ్యంగా)

జగ:- యిప్పుడదీ లేదుగా?

కామ:- లేకపోవటమేమిటి? నేననగూడదుగాని, ఈ పాపిష్టి కళ్లతో చూచాను. పోనీ. పోతేపోయింది. ఆ దౌర్భాగ్యుడితో సరసాలేమిటి,

జగ:- (కోపం పట్టలేక) ఎవడితో?

కామ:- ఆ చంద్రంగాడితోనే! నేననగూడదుగాని, ఈ కామయ్య దాపరికం లేనివాడు. కావాలంటే అమ్మాయినే అడగండి!

జగ:- (ఆవేశంతో) నిజంగానా?

కామ:- అబద్ధం ఆడవలసిన పనేముంది?

జగ:- (కోపంతో) అలాగా! (రివ్వున లేచి) శ్యామలా! (పెద్దగా) ఎక్కడ జచ్చావే?

శ్యామ:- ఆ...వస్తున్నా నాన్నా. (త్వరగా వచ్చింది)

జగ:- నిన్న నువ్వు ఆ నరసయ్యగాడింటికెల్లావా?

శ్యామ:- (భయపడిపోయింది)

కామ:- (నవ్వుతూ) చెప్పమ్మా? నాన్న అడుగుతుంటే దాస్తావెందుకూ?

జగ:- చెప్పవేమే? అలా దయ్యం పట్టిన దానిలాచూస్తావేం! (కోపంతో లేచాడు)

కామ:- మన యింటి వ్యవహారాలు తెలిస్తే అమ్మాయిమాత్రం వెళుతుందా? నీ అవమానం అమ్మాయికి మాత్రం అవమానంకదూ? నేననగూడదుగాని, యింక చిన్న తనం పాపం.

జగ:- (కోపంతో) నీ సోది ఆపవయ్యా! ఏమే వెల్లావా!

శ్యామ:- (కన్నీళ్ళు తుడుచుకుంటూ) వెల్లాను.

జగ:- వెల్లావా? ఎందుకెల్లేవే? ఒసి నిన్ను తగలెయ్యా? నా పరువు తీశావుకదే? నాకడుపున చెడబుట్టావుకదే? (కోపంతో) ఎవరెళ్ళమన్నారు?

కామ:- నేననగూడదుగాని వెళితే వెల్లావుకాని నువ్వు ఆ చంద్రంతో మాట్లాడటం దేనికమ్మా! నువ్వుచిన్నపిల్లవు కాదుగదా! పెళ్ళి కావలసినదానవు. అదేమన్నా, ఆలోచించా?

జగ:- (పళ్లునూరుతూ) ఆ చంద్రంగాడితో మాట్లాడావా?

శ్యామ:- (భయంతో) మాట్లాడాను!

జగ:- (అదిరిపడి) మాట్లాడావా? ఒసి దిక్కుమాలినముండా! ఛీ. నీజన్మ తగలెయ్యా!

కామ:- నేను చెప్పకూడదుగాని, యింకా పెద్దవాళ్ళం మేము బతికేవున్నామా? డబ్బు, దర్పం, అంతస్థులూ-బేధం వుండనే వున్నయ్యా? నాన్న వుండగానే పెళ్లిగాక ముందేనువ్వు ఆ చంద్రాన్ని ప్రేమించటమేమిటమ్మా?

శ్యామ:- తప్పేముంది?

జగ:- (చెంపపగిలేటట్లు కొట్టాడు) తప్పులేదూ? ఎంత తెగించావే! యివ్వాళ నిన్ను నరికిపోగులేస్తాను.

కామ:- (నవ్వి) నువ్వు ప్రేమించట మేమిటమ్మాయి, యింక పదహారేళ్ళన్నా నిండలేదు నేను నమ్మలేను. వాడు నిన్ను మోసంచేశాడు. నేననగూడదుగాని నువ్వు ఆ మోసంలో పడ్డావు.

జగ:- ఇంకా ఎందుకు బ్రతికావే? దిక్కుమాలినముండా! పద, లోపలికి పద. నువ్వు నాచేతిలో యివ్వాళ చచ్చావులే పద.

కామ:- (అడ్డమెళ్తాడు. జగన్నాధరావు నెట్టిపారవేస్తాడు.) యిదుగో షావుకారుగారు. నామాట వినండి. చిన్నపిల్ల. ఈసారికి విడిచిపెట్టండి. నే ననగూడదుగాని అమ్మాయి తప్పేముంది? ఆ దుర్మార్గుడే మోసంచేశాడు లేకపోతే ఈ యీడుకు ప్రేమేమిటి? పత్నిప్రేమిటియింత వరకు ఆ ప్రేమేమిటో నాకు తెలిసిచావలేదు.

శ్యామ:- నానా...నాన్నా...

జగ:- నాన్న (పళ్ళుకొరకి) రా! లోపలికిరా! (బటబటా లోపలకు లాక్కువెళతాడు. లోపల శ్యామల ఏడ్పులు జగన్నాధరావుకొట్టిన దెబ్బలూ, ఆవేశపడటం వినిపిస్తుంది) యికవెళ్ళవుగా? నిన్ను తవ్విపాతేస్తాను. జాగ్రత్తా!

శ్యామ:- వెళ్ళను, వెళ్లను నాన్నా. అమ్మో! నానా! చంపకు చంపకునాన్నా! (కామయ్య పెద్దగా నవ్వుతూ బయటకు వెళుతుంటాడు.

(తెర)

రైతుబిడ్డలు
మహాడపరంగం
-:[తెర]:-

సీను:- (అది నరసయ్యగారిల్లు అంతా వెనుకటి సీనే సుశీల బయిటనుండి ఆందోళనగా ఏడుపు ముఖంతో వస్తుంది. చంద్రంలోపలనుండి బయటకు వెళ్ళిపోతుంటాడు.)

సుశీ:- అన్నయ్యా! మొన్న రాత్రే! (ఆగిపోతుంది)

చంద్రం:- ఊ...ఏమైయింది?

సుశీ:- శ్యామలను వాళ్లనాన్న కొట్టాడట?

చంద్రం:- దేః ??

సుశీ:- మనయింటికివచ్చిందని చావచితక కొట్టాడట! పాపం, తల పగిలిందట! నిన్నల్లా అన్నంతినలేదట. (కన్నీళు తుడుచుకొంది.)

చంద్రం:- హు. అలాగా? (నిట్టూర్చాడు బరువుగా)

సుశీ:- యికనెప్పటికీ మనయింటికి వెళ్ళొద్దన్నాడటన్నయ్యా! (దిగులుగా)

చంద్రం:- సరే! (బాధగా బయటకు వెళ్ళిపోయాడు. సుశీల లోపలకు వెళ్లిపోయింది. నరసయ్య లోపలనుండివచ్చి మంచంవాల్చుకొనికూర్చున్నాడు. ఇంతలో రాఘవయ్య వచ్చాడు. చుట్టకాలుస్తు)

రాఘు:- వంట్లో ఎలావుందే నరసయ్యన్నా!

నర:- యివ్వాళ కాస్త కులాసాగానేవుందిరా! రాత్రి కాస్త జ్వరంతగిలిందిగాని, వెంటనే తగ్గిపోయింది.

రాఘు:- ఈ సంవత్సరం ఏయింట్లోచూచినా ఒకటే రోగాలే

నరసయ్యన్నా! ఏం జ్వారాలేయివి. వట్టి విషజ్వారాలై పోయినై.

నర:- గాలిపాటె సరిగా లేదన్నాడు. రాత్రి వైద్యుడు!

రాఘు:- అదిసరేగాని, రాత్రిఏమిటి దొడ్లోగోల జరిగిందట?

నర:- ఆ...ఏముందిరా! నేను పన్నెండుగంటలప్పుడు గొడ్లకు మేతవెయ్యటానికని చావిట్లోకెళ్లాను. ఇంకా నెలగూక లేదు. గొడ్లకు మేత వేస్తున్నాను. మా ఎడ్లగాట్లో ఎవడో పడుకొనివున్నాడు. ఎడ్లు బుసలుకొడుతున్నయ్ నేను ఏమిటోనని దగ్గరకెళ్లితినగదా, యింకేముంది? ఎవడో తుమ్మమొద్దల్లేవున్నాడు. నన్ను అమాంతంగా పడనెట్టి పారిపోయాడు.

రాఘు:- చేతిలో కర్ర లేదు?

నర:- చావిట్లోకంటూ తీసుకువెళ్లి అక్కడ గోడకానించాను. చేతిలోవుంటే ఒక్కదెబ్బకు పండుకోబెట్టేవాడినే!

రాఘు:- అసలు వాడెందుకుకొచ్చి నట్లంటావు?

నర:- ఆ...ఎందుకొస్తాడురా! దొడ్లో ఎప్పుడూ ఏదో ఒకటి పోతూనే వుంటుందా? వాడేదో యెత్తుకెళ్లటానికేవచ్చి వుంటాడు

రాఘు:- ఓరి వాడితల్లీసిగ్గోయ్యా? యింతకూ యేమీ పోలేదు కదా?

నర:- యేమీ పోలేదు.

రాఘు:- నాకప్పుడే నిద్రపడుతుంది. నిన్నల్లా ఆగరువు దెబ్బదున్ని వచ్చేటప్పటికే వళ్లంతా పులిసిందేమో? యెంతకూ నిద్రపట్టలా! నివ్వు అరిచేటప్పటికి నాకు మతిపోయిం

దనుకో! యింతకూ తల్లిశిగతరగ వాడిరోజులు బాగుండి పోయినైలే! (సత్యంవచ్చాడు)

సత్యం:- మామయ్యా నిన్ను కరణంగారు రమ్మన్నారు.

నర:- యెక్కడున్నాడురా?

సత్యం:- ఇప్పుడే యింటికి వెల్లాడు.

రాఘు:- దేనికే నరసయ్యన్నా?

నర:- అదేరా: ఆ తాళ్ళతోపుదగ్గర ఖాలీస్థలం అమ్మాను గా? అది కొలిపించాలి,

రాఘు;- నేనూ ఆ మాదిగ వెంకడింటికి వెళ్ళిరావాలిపద. వాడి తల్లిశిగ్గోయ్యా! పదిరోజులనాడు బండి పట్టెల్లోయిస్తే యింతవరకూ యిప్పడే నరసయ్యన్నా!

[ఇద్దరూ లేచారు వెళ్లటానికి. సత్యం లోపలికి వెళ్ళి పోయాడు. బయటనుండి రంగారావు వచ్చాడు. ముఖం ఎఱ్ఱబడివుంది. రంగారావుని చూడగనే నరసయ్య ముఖం ప్రక్కకు త్రిప్పుకున్నాడు. రంగారావు కోపంతో]

రంగా:- యిదిగో! రాఘువయ్య బాబాయి. ఒక మాటాగు

రాఘు:- (ఆగి) ఏమిట్రా: రంగారావు

నర:- రారా వెళదాం!

రంగా:- కాదులే! వుండు బాబాయి.

రాఘు:- దేనికిరా?

రంగా:- నాకొక నాలుగొందల రూపాయలు కావాలి. ఇస్తాడో లేదో అడుగు.

నర:- (పోతున్నవాడల్లా ఆగి కోపంతో చూస్తాడు)

రంగా:- అడగవే బాబాయి. నాకు అర్జంటుగా కావాలి.

రాఘు:- దేనికిరా? నాతో చెప్పగూడదూ!

రంగా:- అది తరువాత చెపుతాగా!

రాఘు:- ఏం, నరసయ్యన్నా.

నర:- ఎవడిదగ్గరున్నయిరా! నాలుగొందలు. నాదగ్గరలేవు యిప్పుడు.

రంగా:- (కోపంతో) అందరికీ యివ్వటానికి వుండగాలేంది. నాకివ్వటానికి వుండవేం? బాబాయి.

రాఘు:- అది నన్నడుగుతావేంరా! దగ్గరున్నాడుగా, మీనాన్ననే అడగరాదూ!

రంగా:- ఎవరినడిగితేం నేం?

నర:- నాదగ్గర చిల్లిదమ్మిడీలేదని చెప్పరా!

రంగా:- నాకవసరంగా కావాలనిచెప్పు బాబాయి.

రాఘు:- (బిత్తరపోతాడు)

రంగా:- అలా చూస్తావేమిటి బాబాయి. యివ్వాళ నాలుగొందల రూపాయలివ్వకపోతే బాగుండదు.

నర:- ఒక్కదమ్మిడి నాదగ్గర తీసుకోలేదని చెప్పరా! (ఉద్రేకంగా)

రాఘు:- ఏమిట్రా రంగారావు! ఏమిటిది?

రంగా:- యిదంతా యెందుకు బాబాయి. నా ఆస్తి మర్యాదగా నాకు పంచమను !

నర:- (కోపంతో) ఈ ముండ సంపాదించిందివుంటే పంచు వెళ్ళమనురా!

రాఘు:- నరసయన్నా! నువ్వు తొందరపడతావేం! ఒరేయ్ రంగారావు. దేనికిరా యీ అల్లరి. నలుగురూ వింటే

ఏమంటార్రా?

రంగా:- ఎవరోవింటారని ఊరుకోబట్టే యిలా అయింది.

రాఘు:- ఏమయిందిరా?

నర:- (రోషంతో) బెదరిస్తాడ్రా? బెదరించి నాదగ్గర ఒక్క చిల్లిదమ్మిడి తీసుకుంటాడూ? సిగ్గూసెరం లేకుండా అడ్డ గాడిదల్లే ఊరిమీదతిరిగి, చెడుస్నేహాలు పట్టింది గాలక బెదరిస్తాడు? ఒరేయ్ రాఘువయ్యా! వాడసలు నాకుపుట్ట లేదనుకున్నాను. మాన మర్యాదలు పోయిన తర్వాత వీడి జన్మ తగలెయ్యా చచ్చేం బ్రతికేంరా!

రంగా:- (కోపంగా) ఈ వాగుడంతా నాకనవసరం నాకు కావలసిందల్లా డబ్బు, లేకపోతే నాభాగం ఆస్తి నాకు పంచమను. అంతే! యివ్వాళతో ఆటో యిటో తేలాలి.

రాఘు:- నా మాట వినరా! రంగారావు

రంగా:- నన్ను దేనికి బలవంతంపెడతా బాబాయి. యిక యీ ముండమోపికొంపలో ఒక్క క్షణంవుండను.

నర:- అసలు వుండమని ఏడ్చిందెవడ్రా? వెళ్ళమను. యిక మన ముఖం వాడికీ, వాడిముఖం మనకూ చూపించ వద్దని చెప్పు!

రంగా:- యిలాంటి పాపిష్టిముఖాలు చూడాలని యేడ్చిందెవ రూ? నా ఆస్తి నాకు పంచమను.

నర:- నాగొంతులో ఊపిరుండగా ఒక్క దమ్మిడీ పంచను.

రంగా:- అట్టాగా! నీఅంతు తేలుస్తాను.

నర:- ఎమిటార్రిముండా? నువ్వుచేసేది! నువ్వొచ్చి పిడికెడు బూడిదైనా ఒక్క ఎర్రని యాగాని యివ్వను. పో! నా

యింట్లో నుండి

రంగా:- (కోపంతో) నీయిల్లూ!

రాఘు:- రంగారావు! నలుగురూ వింటార్రా! ఊరుకోరా! నరసయ్యన్నా!......

రంగా:- మా బ్రతుకు నలుగురూ ఏనాడో విన్నారు. (యింతలో. సుశీలా, సత్యం వస్తారు.)

సుశీ:- ఏమిటన్నయ్యా యిది? నాన్నకు అసలే ఒంట్లో బాగుండ లేదు. ఆయన మనస్సుని దేనికి అట్లాపాడు చేస్తావు?

రంగా:- (వ్యంగ్యంగా) ఔను, ఆయన ఆరోగ్యం చెడిపోతే నాకు చంద్రహారాలు చేయించడనా, పట్టుబట్టలు పెట్టడా?

సుశీ:- యిప్పుడు నిన్ను కాదని నేనేంతింటున్నాను.

నర:- అమ్మాయి నువ్వు యింట్లోకెళ్ళమ్మా!

రాఘు:- నువ్వు ఊరుకోమ్మాయి.

సుశీ:- (విచారంగా) అదికాదు బాబాయి. నాన్న నాకు చంద్ర హారం చేయించాడనేగా అన్నాయికికోపం? (మెడలో నుండితీసి) యిదిగో కావాలంటే తీసుకువెళ్ళి అమ్ము కోండి!

నర:- నువ్వెందుకే ఏడుస్తావు? నాకిష్టమైంది. నేను చేయించా ను. ఈనముండసంపాదించింది నేనేంఖర్చుపెట్టలేదు.

రంగా:-వింటున్నవుగా బాబాయి.

సత్యం:- బావా! నామాటవిను.

రంగా:- విన్నాంలేవోయ్, పెద్దన్నాయస్తుడివి. బయలుదేరావు. చేసుకున్న పెళ్ళానికి తిండిపెట్టలేక కొంపలమ్మేట పూ టకూళ్ళు తింటున్నాడూ? ఈయనగారు ఊరుని ఉద్ధరి

స్తాడట?

సుశీ:- (కోపంతో) అన్నయ్యా!

సత్యం:- (అవమానంగా) సుశీ! అదేంలాభంలేదు ఊరుకో! తప్పంతానాదే! వాళ్ళనని ప్రయోజంలేదు. యింతవరకూ వాళ్ళ అభిమానంతో యిక్కడుంటున్నామనుకున్నాం. కాని వాళ్ళకు కష్టంకలిగించేవిధంగా మనం యిక్కడెందుకుండాలి?

నర:- సత్యం

రాఘు:- చదువుకున్నవాడివి నువ్వుగూడా అలా తొందరపడితే ఎలాగురా సత్యం?

సత్యం:- పరిస్థితులు మనల్ని దాటిపోయినాకగూడా యింకా తొందరపడవద్దంటావేం? మామయ్యా!

సుశీ:- (ఏడుస్తూ) మాకుమాత్రం చీమూ నెత్తురూ లేవా? బాబాయి. ఆడపిల్లకు అత్తవారిల్లే పుట్టిల్లంటారందుకనే, అన్నయ్యా! నీదేమీతప్పులేదు. అంతా మాదే తప్పు, నీకు కోపంవస్తుందనుకుంటే ఏనాడో వెళ్ళిపోయేవాళ్ళం? నీతోపాటు నేను మగపుటుకపుడితే నువ్వు యిలా అనగలవా! నేనూ ఆస్తిలోసగం పంచుకొనేదాన్నేగా? రెండుపూటలు తింటానికే నోచుకోలేకపోయాను.

రంగా:- యిదేం ధర్మసత్రం గాదు. మీరంతా సంవత్సరాల తరబడి తింటానికి, యిదిగో రాఘవయ్య బాబాయి. నేను నిజంగానే చెప్తున్నాను. ఈభాగాలపంపిణీ తెగేవరకూ, ఈ యింట్లో వుంటానికిగాని, తింటానికిగాని,

ఎవ్వరికి అధికారంలేదు. జాగ్రత్త! మళ్ళీచెప్తున్నాను
ఇది నాయిల్లు యిందులో నాకు భాగం వుంది. ఈ
దెబ్బతో చావో, బ్రతుకో తేలాలి, యికనుండీ ఎవరి
దారి వాళ్ళుచూచుకోవటం మంచిది. (రివ్వున బయటకు
వెళ్లిపోయాడు. నరసయ్య మంచంలో కూలబడ్డాడు.
రాఘవయ్య శిలాప్రతిమయ్యాడు. సత్యం అవమా
నంతో క్రుంగిపోయాడు. సుశీల దుఃఖంతో కూలి
పోయింది)

సత్యం:- సుశీ, మనపెట్టెలూ బట్టలూ సర్ది వెళ్లిపోదాం.

నర:- (విచారంగా) సత్యం

రాఘు:- సత్యం, పట్టుపట్టుమని ఇప్పుడెక్కడ కెళతార్రా?

సుశీ:- బాబాయి. ఈ ఇంటి విషయాలు చాలాదూరం వెళ్లాయి.
ఇక మేముండటంవలన ఈ ఇంటికి ఏ ఆపదలొచ్చినా
అవి మా నెత్తిమీదపడతయ్యి, వాడిచేత మేము మెడ
బట్టి గెంటించుకొనేదాకా వుండాలా? బాబాయి.
ఇప్పటికే ఆత్మగౌరవం నాశనంచేసుకున్నాం?
(ఏడుస్తూ)

నర:- (దుఃఖంతో) సుశీ...

సుశీ:- నామాటకు అడ్డుచెప్పకు నాన్నా!

నర:- ఈ వృద్ధాప్యంలో నువ్వుగూడా నన్నువిడిచి వెళ్లిపో
తావా? తల్లీ? తల్లిలేకపోయినా నిన్ను ఇంతవరకూ
ఎంతో అల్లారుముద్దుగా పెంచి పెద్దదాన్ని చేశాను.
మీరే నా జీవితానికి వెలుగనుకుంటున్నాను. మీ
పైననే నా సర్వఆశలూ పెట్టుకుని జీవించాను నన్ను

మీరుగూడా ఈదిక్కులేనిస్థితిలో విడిచివెళ్ళిపోతారా, తల్లి!

సుశీ:- అదికాదునాన్నా ! (చెప్పలేకపోతుంది)

సత్యం-నిన్నుకష్టపెట్టటం మాఉద్దేశ్యంకాదు. మామయ్యా ! రేపు ఈసంసారానికి ఏదొచ్చినా మేము అపనిందలపాలవుతాము (కన్నీళ్ళు తుడుచుకుంటూ)నువ్వు చెప్పు రాఘువయ్య మావా? (సుశీల లోపలకు వెళ్ళిపోతుంది)

రాఘు- నిజమేరాసత్యం.(విచారంగా)నువ్వుచదువుకున్నవాడివి. నీకు నేను చెప్పాలట్రా ? నువ్వువచ్చిన తరువాతనే ఈ ఊరూ, ఈఇల్లూ. అంతాబాగుపడి, నాలుగు విషయాలు నేర్చుకున్నాం మేము. కాని యిప్పుడు మీరు మాత్ర మెక్కడికి వెళ్ళతారు ?

సత్యం- ఏదో ? మామయ్య దయవలన చెప్పించిన విద్యాబుద్ధులున్నాయి ఎక్కడన్నా ఉద్యోగంచేసుకుంటే పదిరాళ్లు సంపాదించు కుంటాను. కాస్తమేము ఒకచోట నిలబడ్డ తరువాత నిన్ను మా దగ్గరకు దీసుకు వెళ్తాం లే మామయ్యా !

రాఘు- ఎంత చల్లనిమాట చెప్పావురా !నరసయ్యన్నా, ఇంకా నువ్వు విచారించేదెందుకూ ?

నర:- అదికాదురా, నేను యింతకాలం దేనికి బ్రతకాలి ? నా యిల్లాలుపోయిననాడే నేనుచచ్చిపోతే యివ్వాళ ఈ దుర్మార్గంచూడకుండా పొయ్యేవాడినేగా ? నన్ను భగవంతుడు ఏంచేయమని యింతకాలం బ్రతికించాడో ?

సత్యం- అదేమిటి మామయ్యా ! నువ్వుగూడా అలా అధైర్య

పడిపోతే ఎట్లా? కష్టాలు కలకాలం వుంటయ్యా!

నర– కష్టాలు, ! ఎన్నికష్టాల్ని, ఎంతదుఃఖాన్ని భరించి దిగ మ్రింగానో ఎవరికి తెలుస్తుంది ?

రాఘు- సత్యం, నేను ఒకటి చెవుతాగాని వింటావట్రా ! నువ్వుయిప్పుడు పట్టుపట్టుమని యెక్కడికి పరుగిడ తావురా ? నీకభ్యంతరం లేకపోతే ఊరి మధ్యనున్న మాపాతయింట్లో కొంతకాలంవుండరా ? కొంత కాలం పోతే, పరిస్థితులు నెమ్మదించాక చూచుకోవచ్చు, నీకు యిష్టమేనట్రా ?

సత్యం;– సరేలే, మామయ్యా! ఈ ఇల్లుకాకుండా వుంటేసరి!

నర;– రాఘువయ్యా! ఇప్పుడు వాళ్లకు నువ్వేదిక్కురా! వాళ్ల కాఇల్లు బాగుచేయించిఇవ్వు. మిడిమేళంగా వెళ్లి వాళ్లె క్కడ అవస్థలు పడతార్రా?

రాఘు!- నువ్వుఊరుకో నలసయ్యా! సత్యానికొచ్చిన భయం లేదు. నేనున్నాగా! ఆ. బజారుకెళ్లేపనే మరచిపో యాము. వెళదాం వస్తావటే నరసయ్యా!

నర:– పదరా! వెళ్లివద్దాం? (యిద్దరూ లేచి వెళ్లిపోతారు విచారంగా. సత్యంగూడా బయటకు వెళ్లిపోతాడు. చంద్రం వస్తాడు. సుశీలలోపలనుండి విచారంగావస్తుంది చంద్రంచూచి ఆశ్చర్య పోతాడు.)

చంద్రం:– ఏమిటమ్మా సుశీ అలావున్నావు?

సుశీ:– (చెప్పలేక కన్నీల్లు విడుస్తుంది.)

చంద్రం:– అదేమిటమ్మా! దేనికి ఏడుస్తావు? నాన్న ఏమన్నా అన్నాడా?

సుశీ:- అన్నయ్యా! (ఏడుస్తుంది)

చంద్రం:- (అర్థంకాక) ఏంజరిగింది? నాతో చెప్పటానికేం? అబ్బే! ఏమిటా ఏడవటం? (కన్నీళ్ళు తుడుస్తాడు.)

సుశీ:- చిన్నాన్నాయీ, నాన్నా పోట్లాడుకున్నారు.

చంద్రం:- ఎప్పుడూ? (ఆశ్చర్యంగా)

సుశీ:- ఇప్పుడే! (కన్నీళ్ళుతుడుచుకొంటూ)

చంద్రం:- వాళ్ళిద్దరూ పోట్లాడుకుంటే నువ్వు యేడవటం దేనికి?

సుశీ:- మేముగూడా ఇక్కడనుండి వెళ్ళిపోతామన్నయ్యా!

చంద్రం:- మీరా! ఎవరెవరూ? దేనికి?

సుశీ:- చిన్నాన్న ఇ, బావను చాలామాటలన్నాడు. మేము గతిలేక మీ ఇంట్లో పూటకూళ్లు తింటున్నా మట? అంతా ఇప్పుడెందుకులే అన్నయ్యా! ఎప్పటికైనా మేము వెళ్ళవలసిన వాళ్ళమేగా?

చంద్రం:- ఈభాగ్యానికేనా? నేను కనుక్కుంటానుగా ఊరుకో! వాడికేనా! నాకుమాత్రం ఇల్లులేదూ! (ఇంతలో తెరలో నరసయ్యనౌకరు కోటిగాడు పరుగెత్తుకుంటూవస్తాడు)

కోటి:- చంద్రయ్యగోరూ! చంద్రయ్యగోరూ!

చంద్రం:- (అదిరిపడి) ఎవరూ?

కోటి:- నేనండీ కోటిగాడిని.

చంద్రం:- (లేచి) ఏమిట్రా! ఏమిటీ!

కోటి:- చిన్నదొరగారు ఆ పాలబట్లఎద్దుని తోలుకెళ్లి ఆ కామయ్యగారెంటికాడ అమ్ముకుంటున్నాడు దొరా!

చంద్రం:- నిజమేనా?

కోటి:- నిజమేనండీదొరా! నేను పొలాన్నుండి గడ్డిమోపు

తెచ్చేసరికి గాటిని ఎద్దులేదు. దీనిపడిచావ, ఊడదీసుకు పోఇందేమోనని ఎతకటాని కెల్లా! యింకేముందీ ఆశామయ్యగారి దొడ్లోవుంది. పోయిచూద్దు నుగందా చిన్నదొరగారు డబ్బుతీసుకుంటున్నారు. నేను అడగబోతే కర్రతీసుకుని నావెంటపడ్డాడండీ!

చంద్ర:- సరే! పో! (నౌకరి వెళ్ళిపోయాడు. చంద్రం మంచం మీద కూలబడ్డాడు, ముఖం ఎర్రబడింది, ఉద్రేకంతో రివ్వునలేచాడు. మూలనున్న ముల్లుకర్రతీసుకుని వెళ్ళబోయాడు. సుశీల పెద్దగా అరుస్తూ అడ్డువచ్చింది.)

సుశీ:- అన్నయ్యా? అన్నయ్యా?

చంద్రం:- లే, అడ్డులే, ఈవేళ వాడిచావో? నాచావో తేలిపోతుంది. యిన్ని జరిగినాక బ్రతికేం చచ్చేం?

సుశీ:- అన్నయ్యా! నామాట విన్నయ్యా! (ఏడుస్తూ)

చంద్రం:- సుశీ, నన్ను ఆపకు, యిలాగనే వాడి నీస్థితికి తెచ్చాం ఒక్కసారి కాలో, చెయ్యోవిరిచివేస్తే చచ్చినట్లుపడి వుంటాడు.

సుశీ:- వాడు నీయంతవాడయ్యాడు. నువ్వు ఇప్పుడిలాచేస్తే లోకం మెచ్చదన్నాయ్యా!

చంద్రం:- (రోషంతో) అదంతా మించిపోయింది. వదులు. వదులుతావా లేదా! సుశీ (అరిచాడు)

సుశీ:- (గంభీరంగా) అన్నయ్యా! వాణ్ణిచంపేముందు నన్ను చంపి మరీవెళ్లు.

చంద్రం:- సుశీ...(పెద్దగా అరిచాడు మళ్లీ)

సుశీ:- ఔనన్నయ్యా! నువ్వు నన్ను చంపిమరీ వెళ్ళు. నువ్వుతొందరపడితే మనసంసారం బజారుకెక్కుతుంది. ఒక్కటాలోచించన్నయ్యా! నువ్వువాణ్ణిచంపివేస్తేలోకం ఏమంటారు? ఆస్తికోసం వాణ్ణిమనం చంపామంటుంది నిజానిజాలు లోకానికి తెలియవు. (కాళ్ళుపట్టుకొని) అమ్మకడుపున మనముగ్గురం పుట్టాము. అమ్మకడుపులో చిచ్చుపెట్టకన్నయ్యా! మన కుటుంబాన్ని నిందలపాలు చేయకన్నయ్యా! వాడిపద్ధతులు మనకు నచ్చకపోతే మనం దూరంగావుందాం! లోకం మెచ్చదన్నయ్యా! ఈ నింద నాకొస్తుంది. (ఉద్రేకంతో) మీ కంత కొట్టుకోవాలనివుంటే నేనీఇంట్లోవుండగా మాత్రం వీల్లేదు.

చంద్రం:- (క్రజారి క్రిందపడిపోయింది ఆవేశం తగ్గిపోయింది. మంచంమీద కూలబడ్డాడు. ముఖంచేతులతో కప్పుకున్నాడు. కళ్ళవెంట నిప్పులకుబదులు నీళ్లువచ్చాయి) ఏంపనిచేశావే సుశీ ...ఛి...వెధవబ్రతుకు. ఆ ఎడ్లను యెంతప్రాణంగామెపాను అవి మనఇంటికి యెంతటి పేరు ప్రతిష్టలు తెచ్చినై, (యింతలో రంగారావే వచ్చాడు నోటితో ఈలపాట పాడుకుంటూను సుశీల వెళ్లిపొమ్మని సైగచేసింది. కాని, అదిపట్టించుకున్నట్లులేదు. సరాసరి దర్జగా లోపలికొచ్చాడు. చంద్రానికి ఆవేశం మళ్లీ పొంగింది సుశీల వణికిపోతుంది)

చంద్రం:- ఎద్దేమైయిందిరా?

రంగా:- (నిర్లక్ష్యంగా) అమ్మేశాను.

చంద్రం:— (ముఖం ఎర్రబడింది) యెవరినడిగి!
రంగా:— నాయిష్టంమీదనే! (గంభీరంగా)
చంద్రం:— నీయిష్టంమీదనేనా?
రంగా:— (రెట్టిస్తూ) ఔను
చంద్రం:— ఎందుకమ్మావురా?
సుశీ:— అన్నయ్యా!
చంద్రం:— (కోపంగా) నువ్వూరుకో సుశీ, ఎందుకమ్మావురా?
రంగా:— నాకు డబ్బుఅవసరముండి.
చంద్రం:— గడ్డితినకపోయావు?
రంగా:— (పలుకడు)
చంద్రం:— ఎవరినడిగమ్మావు! పలుకవేం?
రంగా:— (కోపంతో) చెప్పాను. నాఇష్టమేనని!
చంద్రం:— నీ పెత్తనమేనన్నమాట?
రంగా:— ఔను. నాఆస్థిమీద నాపెత్తనంలేకపోతే, ఇంకెవరి కుంటుంది? నువ్వెవ్వడివి అడగటానికి?
చంద్రం:— అంత బరితెగి పోయావన్నమాట?
రంగా:— మిమ్మల్ని బట్టే?...
చంద్రం:— ఆ...మాదర్చెద (లేగాడు పెటపెటా గూబపగిలే ట్లుగా కొట్టాడు. ఆవేశంలో రొప్పుతూవుంటాడు. సుశీల భయంతో లోపలికి పారిపోయింది.)
చంద్రం:— తిత్తితీస్తాను. జాగ్రత్త! ఛీ. వెధవబ్రతుకు. ఎందుకురా వెళ్ళొచ్చినై, నీపుటక తగలెయ్యా! (ఆగలేక లోపలకు వెళ్ళిపోబోతూవుంటాడు. రంగారావు నిశ్శబ్దంగా

నలువైపులాచూచాడు. (ప్రక్కనున్న ముల్లుకర్ర తీసుకుంటున్నాడు. ఇంతలో నరసయ్య బయటనుండివచ్చి చూచి కంగారుపడ్డాడు. రంగారావు రోషంతో వుండటం గమనించాడు. చంద్రాన్ని కొట్టబోతున్నాడని గ్రహించాడు ఆవేశంతో)

నర:- ఏమిట్రా! అది? ఒరేయ్ రంగడూ? (పెద్దగా అరుస్తూ) మధ్యకు పరుగెత్తాడు. రంగారావు కర్ర విసురుగావెళ్లి బలంగా నరసయ్య తలమీద పడింది. ‘‘అమ్మా’’ అంటూ క్రింద పడి పోయాడు. రక్తంలో మునిగి పోయాడు. చంద్రం పోతున్నాడల్లా వెనుదిరిగిచూచి తండ్రిని పట్టుకున్నాడు. రంగారావు కర్రక్రిందపారవేసి నిశ్శబ్దంగా బయటకు వెళ్లిపోయాడు. సుశీలవచ్చిచూచి కెవ్వున కేక వేసింది.

చంద్రం:- నాన్నా ...నాన్నా...(క్రిందపడ్డ కర్రతీసుకుని బయటికి పరుగెత్తాడు. సుశీల అన్నయ్యా! అంటూ అరిచింది.)

(తెర)

రైతు బిడ్డలు

నాల్గవరంగం

-:[తెర]:-

సీను:- (అది నరసయ్యగారి యిల్లు. అంతా వెనుకటిమాదిరిగానే వుంటుంది. బయిటనుండి చంద్రం వస్తాడు. వీధినుండిపాటవినపడిద్ధి.)

పాట

ఈ బ్రతుకులే యింతేనురన్నా
మన బాధలకు అంతమేదన్నా॥
మనిషి మనిషికిమధ్య
మమతలే త్రెంచుకొని
శోకిస్తే ఏముందిరా
లోకమే యింతేనురా? ॥ఈ॥
అన్నపై తమ్మునికి
అనుమానమేరన్నా
తండ్రిపై కొడుకుకి
తగని ద్వేషంబన్నా
గుండె గుండెకు మధ్య
ఘోషించు ద్వేషాలు
ఆరిపోయే దెన్నడన్నా-మన
ఆత్మలకు శాంతిలేదన్నా ॥ఈ॥

(యింతలో నరసయ్యగారి పాలేరు కోటిగాడు వస్తాడు)

కోటి:- చంద్రయ్యగోరూ

చంద్రం:- (తలెత్తి) ఏమిట్రా!

కోటి:- ఆ పాడిగేదలు అల్లాడి చత్తున్నయ్యండి

చంద్రం:- దేనికి!

కోటి:- ఆటెని నిన్నా యియ్యాల్లా పాలుదీసినాళ్ళే లేరండి.

చంద్రం:- ఓ...అదా! (నిట్టూర్చాడు)

కోటి:- పాడిగేదలు కట్టుగొయ్యలదగ్గర అల్లాడిచత్తున్నయ్యండి

చంద్రం:- నేనేం చేచేదిరా!

కోటి:- అట్టాగంటే ఎట్టాగండిదొరా? చిన్నప్పటునుండీ ఆ గొడ్డాగోడా మంచిచెడ్డల్ని చూత్తుంటి మీగేనయ్యే పెద్దదొరగారు మంచంపట్టిరి, చిన్నదొరగారు ఈసందు కైగాల[illegible]గిచూడ్డాయే ఆదొరసానెమ్మగారు ఊరిమధ్య కెళ్ళిపోయిరి. అంతా అట్టాగంటే ఎట్టాగండిదొరా?

చంద్రం:- (విసుగ్గా) ఏమిటీసోది?

కోటి:- నిన్నల్లా పాలుతియ్యకపోతిరి. యియ్యాలన్నా ఆటి ముఖం చూసినాళ్ళు లేకపోయిరి. పొద్దుగూకోత్తుంది. ఆ గేదలు రెండూ కట్టుగొయ్యల దగ్గర గోడలుపగిలే టట్లు అరిచి చత్తుండయ్యండి.

చంద్రం:- చస్తేచావనీయి. అందరిపీడా విరగడైపోతుంది.

కోటి:- ఆ లేగదూడలు నిన్నల్లా అరచి అరచి యియ్యాల అడ్డం పడిపోయినైయండి. ఆ పాడిగేదలు తాళ్లు త్రెం పుకుపోతున్నయి.

చంద్రం:- వెళ్లి ఆదూడల్ని పాలకువదిలిపెట్టు. అవ్వయినా తాగి బ్రతుకుతై.

కోటి:- ఆ పాలన్నీ అయ్యేక్కడ తాగిచత్తయండి. ఒక్కొక్కటి నాలుగుశేర్లపాలు యిచ్చే గేదెలయ్యె, యిదివరకు సుళీ

లమ్మగారు సుబ్బరంగా పాలుతీసినా యింకా ఆ దూడ లకు పాలెక్కువై జబ్బుచేసినైకదండి?

చంద్రం:- పోనీ, మా రాఘవయ్య బాబాయిని తీసుకెళ్ళమని చెప్పిరా?

కోటి:- ఆ రెండు గొడ్లపాడి ఆ రాఘవయ్యగోరు తీసుకెళితే ఏమొత్తుందండీ? మీాకిష్టమైతే...సుశీలమ్మగారికి చెప్పి వస్తాను.

చంద్రం:- నీకుకాదురా చెప్పేది! నువ్వెళ్ళి చెప్పినపని చెయ్య రాదూ?

కోటి:- సరే! అట్టాగే లెండిదొరా! (వెళ్ళిపోతూ మళ్ళీ తిరిగి వచ్చాడు)

చంద్రం:- దేనికిరా మళ్ళీవచ్చావు?

కోటి:- (నసుకుతూ) పెద్దదొరగారికి ఎట్లావుంగండి వంట్లో!

చంద్రం:- ఈ రెండురోజులనుండే ఆయనపరిస్థితి ఆందోళనగానే వుంది. యివ్వాళకాస్త కులాసాగావున్నాడు.

కోటి:- (విచారంగా) పోనియ్యండిదొరా! ఆ మారాజు ఈ గం డం తప్పి బతికి బయటపడితే అదే పదివేలు. పదేళ్ళ నుండే ఈదొడ్లో నౌకరి చేస్తున్నాను. నన్ను ఎన్న డన్నా ఒక్కమాట అనియెరుగా? ఏందో పెద్దమ్మోరు ముసించుకొచ్చి అంతఘోరం జరిగిపోయింది. (అమా యకంగా) యింకా సుశీలమ్మగోరు యిక్కడకురాదా దొరా!

చంద్రం:- యింకా అదెందుకొస్తుందిరా! దానికి యిక్కడేం

యిల్లావాకిలా? పడిపంచల బ్రతుక్కై పోయింది,

కోటి:- నలుగురుండాక మాటా మాటారాకుండా వుంటుందా దొరా! సుశీలమ్మగారుపోయినాక ఈ ఇంటికళే పోయిందండి!

చంద్రం:- నాన్న సంపాదించిన గౌరవమర్యాదలు పోయినై. బంగారంలాంటి ఎద్దుపోయింది. నిన్నటివరకూ కళకళలాడుతూవుండే ఇల్లంతానూన్యమైపోయింది. ఇప్పుడు "దినదిన గండిం, దయ్యాలపోరు,, లాగుంది.

రాఘు:- (వస్తూ) ఒరి, వీళ్ళతల్లిశిగ్గొయ్యా! వాళ్ళకు మరీ పట్టపగ్గాల్లేకుండా వున్నాయిరా? ఈకొంపకీగతిపట్టిందంటే, నేను ఏమిటోననుకున్నాను. కాని, ఈగోడచాటు గుసగుసలుచూస్తే యిప్పుడర్ధమౌతుందిరా?

చంద్రం:- ఏమిటిబాబాయి? ఏమిటి? (కోటిగాడు వెళ్ళాడు.)

రాఘు:- ఒరి, నీమేళాం పాడుగాను, నువ్వొవట్టి పిచ్చాడివిగా? వాటితల్లిశిగ్గొయ్యా! ఆ ఎడ్లపందాలవల్ల వచ్చిచచ్చిందేముంది? పండంటికాపురం పాడుచేశావు!

చంద్రం:- (ఆశ్చర్యంగా) బాబాయి.

రాఘు:- ఆ యదవలుయాళ్ళు మనముదనష్టపోడిని బుట్టలోవేసుకుని యిట్లాపగహాదిస్తారని నేనెప్పుడూ అనుకోలేదురా

చంద్రం:- అసలు ఏంజరిగిందో చెప్పుబాబాయి.

రాఘు:- ఆ...ఏంజెప్పిచచ్చేదిరా! అది తలుపుకొస్తే ప్రాణం తరుక్కు- పోతుంటేను. ఆ ముదనష్టపు ఎడ్లపందాలదగ్గర జరిగిన పోట్లాట యింతకాడకి తెస్తుందనుకోలేదు వీడు!

దేనికి తెచ్చినట్లు పడి నేల చూస్తావు ? వాళ్ళ పగ సాధించటానికి మంచి శాంతనస్తాంచూరా ?

చంద్రం:- శ్యామలను కనుక్కుంటే యింక ఏమన్నా సంగతులు తెలుస్తాయేమో ?

రాఘు:- ఎట్లాకనుక్కుంటారా ? ఈరాత్రికి దానికి పెళ్ళయ్యి, మీ యింటికి వస్తుందని దాన్నచచ్చేటట్లు బాదాడట వాళ్ళ బాబు ముండాకొడుకు. ఈ పెళ్లిసంబట్లో ఎట్లావీలు పడుతుందిరా ?

చంద్రం:- (బరువుగానిట్టూర్చి) యివాళ రాత్రికి పెళ్లి. అవును ఆ మాటేమరచిపోయాను.

రాఘు:- (వినపడక) ఏమిట్రాఅంటావు ?

చంద్రం:- ఆ...ఆ...ఏమీలేదు బాబాయి. నాన్న కెలావుంది ?

రాఘు:- యివ్వాళమధ్యాహ్నంనుండి కొంచెం జ్వరం తగిలిందట ! వెళ్లిచూచిరాకపోయావా !

చంద్రం:- వెళ్లొస్తాలే బాబాయి. యిదిగో బాబాయి. మాపాడి గేదెల్ని పాలుతియ్యలేదు నువ్వుతీసుకెళ్ళు,

రాఘు:- నాకెందుకురా ? మా పాడి గొడ్లపాలే త్రాగేవాళ్ళు లేకపోయారు.

చంద్రం:-అవి ప్రొద్దుటినుండి అరచిచచ్చిపోతున్నయిబాబాయి

రాఘు:- ఓరి నీమేళాంపాడుగాను ఆమాటచెపితే నేనుతీసిచ్చి పొయ్యేవాడినేగా ?

చంద్రం:- పోనీ యిప్పుడుతీసుకెళ్ళు.

రాఘు:- ప్రొద్దుగూకవచ్చింది. యికనన్నా దీపం వెలిగించరా ? నేను వెళ్లిపాలుతీసి యిచ్చివస్తాను. ఒరి వాళ్ళతల్లి శిగ్గొయ్యా. బంగారంలాంటి సంసారాన్ని ఎలాపాడు

జేశావ్రా? (రాఘవయ్య వెళ్ళిపోయాడు. చంద్రంఅలాగే దిగులుగా కూర్చున్నాడు. ఇంతలో బయటనుండిసన్నాయిమేళాలధ్వని వినిపించింది. కంగారుపడ్డాడు. ఆందోళనతో బాధపడుతూ కూర్చున్నాడు. మళ్ళీ లేచాడు. లోపలకువెళ్లాడు. మళ్ళీవచ్చి కూలబడ్డాడు. ఇంతలో శ్యామల వచ్చింది. పెళ్ళికూతురు ముస్తాబులో వుంది. ముఖం అంతా ఏడుపుతో ఎర్రబడివుంది. శ్యామలను చూడగానే చంద్రం రివ్వునలేచివెళ్ళాడు. శ్యామల దుఃఖం ఆపుకోలేకపోయింది.)

చంద్రం:— శ్యామలా!

శ్యామ:— చంద్రం...(ఇద్దరూ కలిసిపోయారు. ఒకక్షణం గడిచింది. బయట సన్నాయిమేళం మళ్ళీవినిపించిందిఇద్దరూ అదిరిపడ్డారు.)

చంద్రం:— నిన్ను ఎవరూచూడలేదా? శ్యామలా!

శ్యామ:— లేదు.

చంద్రం:— మీనాన్న లేడా ఇంట్లో?

శ్యామ:— వున్నాడు!

చంద్రం:— నువ్వు వచ్చినట్లు తెలిస్తే!

శ్యామ:— చంపేస్తాడు! అంతేగా!

చంద్రం:— అంతేనా!

శ్యామ:— కాకపోతే ఇంకా ఏంచేస్తాడు? తనపగ సాధించుకోటానికి నాజీవితాన్ని పాడుచేస్తున్నాడు. (ఏడుస్తుంది.) ఈ పెళ్లికన్నా నన్నేంచేసినా నేను చింతించను.

చంద్రం:— ఏడుస్తున్నావా శ్యామలా?

శ్యామ:— అంతకంటే ఆడదాన్ని నేను చేయగలిగిందేముంది?

నన్నుయిలా అన్యాయంచేస్తావుంటే నువ్వుచూస్తూ ఫూరుకుంటావా?

చంద్రం:- నన్నేజేయమంటావు శ్యామలా? అవతల మానాన్న మృత్యుముఖంలోవున్నాడు. ఈ ఇంట్లో "నా", అనే వాళ్ళులేరు. లేకపోతే...(పళ్ళు కొరుకుతాడు. కోపంతో)

శ్యామ:- లేకపోతే నేను ఈమనస్సులేని మనువుకువెళ్ళి కుళ్ళి కుళ్ళి యేడవాలసిందేనా!

చంద్రం:- లేదు. నువ్వు ఏడవనక్కరలేదు.

శ్యామ:- అంతభాగ్యంకూడానా! ఇప్పుడునన్ను ఎంచేసినా నీదే భారం. నిన్నుయెంతగా ప్రేమించానో ఎవ్వరికేం తెలుస్తుంది? నా ఆశలన్నీ అడుగంటి పోతున్నయి నన్ను...నన్ను ఇలా పరాయిదాన్ని చేస్తుంటేచూస్తూ ఫూరుకుంటావా? చంద్రం!

చంద్రం:- (ఆవేశంతో భాధపడుతూ) నన్నుకాస్త ఆలోచించుకోనీయి శ్యామలా? అవతల మానాన్న మృత్యుముఖంలోవున్నాడు. ఒకవైపున మా కుటుంబమంతా ముక్కలైపోయివుంది. నను...నన్ను అర్థంచేసుకో శ్యామలా?

శ్యామ:- నిన్ను అర్థంచేనుకున్నానుకాబట్టే పెళ్లి పీటల మీద నుండికూడా లేచివచ్చాను. మానాన్నచేత ఎన్నో హింసలు పడ్డాను. నువ్వూ నన్ను కాదంటే ఈగుక్కెడు ప్రాణంపోవటానికి చాలామార్గాలున్నయిలే చంద్రం.

చంద్రం:- (ఆవేశంతో) శ్యామలా!

శ్యామ:- నిన్నటివరకు తియ్యాటి కలలుకన్నాం, ఈ జీవితానికి

నువ్వొ ల్లుసుకున్నా (ఏడ్చింది)

రాఘు:- (బయట నుంచి పెద్దగా) చంద్రం! ఒరేయ్ చంద్రం. ఒకసారి ఇట్లారా! రా!

చంద్రం:- ఆ... వస్తున్నా బాబాయి. శ్యామల ఒక్కక్షణం ఆగుతా వా?

శ్యామ:- మా ఇద్దరి స్నేహాలూ తెగిపోవటానికివుందిగూడా ఒక్కక్షణమే (వినుపించుకోడు. బయటకువెళ్లాడు. శ్యామల కొయ్యబారిపోయింది. కన్నీళ్లు జలజలరాలి క్రిందపడ్డయి. ఇంతలో కామయ్య వచ్చాడు నవ్వుతూ కామయ్యనుచూచి శ్యామలహడలిపోయింది.)

కామ:- అమ్మాయి ఏంటమ్మా నాన్న నీకోసం వెతుకుతున్నాడు. ఇంకెక్కడ పెళ్లివాళ్లేమిటి? నువ్వుఇక్కడికి రావట మేమిటి? నేను గూడా నువ్వు ఇలాచేస్తే నాన్న గారికి ఇంకేమన్నా వుంటుందా? చెప్పు?

శ్యామ:- (పెద్దగా ఏడ్చింది. పలుకదు

కామ:- ఇంకా అలాగే ఏడుస్తావేం తల్లీ? నలుగురికి తెలిస్తే ఎంత ప్రతిష్ఠ. రామ్మా; రా పోదాం! (దగ్గరకొస్తాడు. శ్యామల లోపలకు పారిపోవాలని చూస్తుంది. కాని కామయ్య అడ్డుపడతాడు. చెయ్యపట్టుకుని తీసుక వెళ్లిపోతాడు శ్యామల ఏడుస్తుంది.)

శ్యామ:- నన్నువదిలిపెట్టు. నేనురాను

కామ:- అదేమ్మా! అట్లకాదమ్మా! నలుగురికి తెలిస్తే యింకా తలకొట్టుకోగలవా?

జగ:- (బయటనుంచి పెద్దగా అరుస్తూ) ఒరేయ్ కామయ్యా ఒకసారి ఇక్కడకు రా! దీనిజన్మ తగలెయ్యా! ఇంకా

అక్కడజచ్చింది దేనికిరా?

శ్యామ:- నేను...(ఏడుస్తుంది)

రామ:- నాన్నకు నేనుమాత్రం నిన్నుఅప్పగిస్తానా? నేననగూడ దుగాని. నా కూతురొకటి, నువ్వొకటినా? రా! పరవా లేదులే! రామ్మా! (ఇంతలో రఘువయ్యవచ్చాడు. రాఘువయ్యనుచూచి బలవంతంగా లాక్కెళ్ళబోతాడు)

- అలానిలబడితే ఎలాగమ్మా! అవతల పెళ్ళిముహూర్తం గూడ సమీపిస్తుంది. పద.

రాఘు:- ఒరినీతల్లి శిగతరగ! యిక్క శ్రీకూడా దాపురించా వట్రా!

రామ:- రాఘవయ్యా కాస్త జాగ్రత్తగా రానీయి మాటలు.

రాఘు:- ఎందుకురాముండా! నీకునుల్లే చంకల క్రింద మట్టినలిపి లోకులకాపురాలు పాడుచేసేరకం కాదురానాది! ఛీ. నీ జన్మతగలెయ్యా! (పైనవూస్తాడు రామయ్య ఒక్క సారి కోపంగాచూచి శ్యామలను బలవంతాన లాక్కె వెళ్లాడు. యింతలో చంద్రంవచ్చి చూచాడు. మూల నున్న కర్రకోసం పరుగెత్తాడు. రాఘవయ్య పట్టుకోని ఆపుతూ)

రాఘు:- చంద్రం. చంద్రం. ఏమిటిరా! ఏమిటిది! ఈ పిచ్చి ఆ వేశం? (ఇంతలో బయట నుండి శ్యామల "అమ్మా నాన్నా...నన్ను చంపకు. నన్ను చంపకు...పదవేదిక్కు మాలినముండా. పద,, అన్నమాటలు వినిపిస్తాయి.)

చంద్రం:- బాబాయి. నన్నువదలు. ఇవ్వాళతో వీళ్ళ గోరి కడతాను ఇంతజరిగినాక ఇంకా బ్రతుకెందుకు బాబాయి

రాఘు:- ఓరి. పిచ్చిముఖమా? తొందరపడితే పనులవుతయ్యా!

అవతల నాన్నకు జ్వరంలో సంధిగుణాలుగూడా ప్రవే
శించినైయట. త్వరగా అక్కడకుపద.

చంద్రం:- (చంద్రం కర్రక్రిందపడవేశాడు. మంచంమీద కూల
బడ్డాడు) ఎంతపనిజరిగింది బాబాయి.

రాఘు:- ఒరి వీళ్లతల్లిశిగ్గొయ్యా! మీ బ్రతుకుల్ని కాస్తా పాడు
చేస్తున్నారుగదా? (ఇంతలో బయట సన్నాయి మేళం
వినిపిస్తుంది. చంద్రం ఆవేశం మరీ పొంగుతుంది.)

చంద్రం:- బ్రతికిసాధించాలి. ఏంసాధిస్తాను. నా ఆఖరిప్రయత్నం
గూడా విఫలమైపోయింది. నాబ్రతుకే భగ్నమైపో
యింది.

రాఘు:- ఏమీకాలేదురా. నాన్నదగ్గర కెళ్లొద్దాంరా? అక్కడ
సుశీల వక్కతే ఏడుస్తూకూర్చునివుంది. వెళదాంపదరా
(ఇంతలో నరసయ్యనౌకరు కోటిగాడువచ్చాడు ఏడు
స్తూను.

కోటి:- చంద్రయ్యగోరూ!

రాఘు:- ఏమిటిరా?

కోటి:- చిన్నదొరగారూ కొట్టాడండి.

చంద్రం:- దేనికి?

కోటి:- వామిలో గడ్డిదుయ్యటానికి వెళతేను. దుయ్యటానికి
వీల్లేదని కొట్టాడండి.

చంద్రం:- అట్లాగా! (ఆవేశంతో లేస్తాడు)

కోటి:- యికనుండి వామిచాయలకొస్తే పూడ్చిపెడతానన్నా
డండి.

చంద్రం:- విన్నావుగా బాబాయి? ఎంతవరకని తలవంచుకొని
పొయ్యేది? వరేయ్, నువ్వువెళ్ళిగడ్డిదుయ్యి, ఎవడడ్డ

మొస్తాడో చూస్తాను.

రాఘు:- ఒరేయ్ చంద్రం నువ్వు తొందరపడతావేమిరా? అవతల నా న్నకు ప్రాణంమీదకొచ్చింది. ముందు అక్కడకుపదరా?

(యింతలో రంగారావే వచ్చాడు. కోటిగాడు పారిపోయాడు)

రంగా:- యిదిగో! రాఘవయ్యబాబాయి. ఈపాలి కేకలకుబెదరిపొయ్యే వాళ్ళెవరూ లేరిక్కడ! యివ్వాళనుండీ ఆ వామిలో గడ్డిదుయ్యటానికి వీల్లేదు!

చంద్రం:- ఎట్లా వీల్లేదో చూస్తాగా?

రాఘు:- నామాట ఎవరన్నా వింట్నారా! మీరు యిద్దరూ తగువుపెట్టుకొని ఆనోరులేని పశువుల్ని చంపుతారట్రా

రంగా:- బాబాయి. నువ్వు మావిషయాల్లో కలుగజేసుకోకు, యిదిగో! ఈ యింటికిగూడా తాళం వేస్తున్నాను. బాగాలపంపిణీ అయినతరువాతే ఈ కొంపలో ఎవరున్నాను. అంతవరదాకా ఎవరిదారివాళ్ళు చూచుకోవటం మంచిది!

చంద్రం:-ఆమాత్రం గుండెలుంటే వచ్చి యింటికి తాళంవెయ్యమను తెలుస్తుంది?

రంగా:-(వుద్రేకంగా) ఎవరికి గుండెలున్నదీ యిప్పుడే తేలుస్తాను రమ్మను ఎవడడ్డమొస్తాడో? (వెళ్ళి యింటికి తాళం వేస్తాడు. చంద్రం మూలనున్న పలుగుదీసి తాళం బద్దలుకొట్టబోతాడు. రాఘవయ్య అడ్డమొస్తాడు.)

రాఘు:- నామాట వినండిరా రంగారావు! అంతాపంచుకోవాలంటే కాస్తగుట్టుగా పంచుకోండిరా? యిలా నలు

గురూ నవ్వాలటరా!

చంద్రం:- మానమర్యాదలు మట్టిలో కలిసినాక బ్రతికేందుకు

రంగా:- పెద్దమర్యాదకలవాడివి దొరికావులేవోయి. యిదిగో బాబాయి. మళ్లీ తాళంతీ స్తేమాటదక్కదు.

చంద్రం:- బాబాయి అడ్డంలే!

రంగా:- తాళంమీద చెయ్యివేసి బ్రతుకు తెలుస్తుంది?

రాఘు:- రంగారావు!

రంగా:- బాబాయి. మళ్లీ చెపుతున్నాను. మా విషయాల్లో జోక్యం కలుగుజేసుకోకు. ముసలాడ్ని మంచిజేసుకొని ఆ స్తంతా కాజేయాలనిచూస్తారా చూద్దాంగా?

చంద్రం:-ఏమిట్రా? నువ్వుచూచేది! (పైకెళ్లబోతాడు)

రంగా:- రానీయి. ప్రాణంమీద తీపివుంటే, (ఇంతలో బయట నుండి సన్నాయిమేళం తీవ్రస్థాయిలో వినుపిస్తుంటుంది. కోటిగాడు పరుగెత్తుకుంటూవస్తాడు. చంద్రం తాళం బ్రద్దలుకొట్టటానికి రెండుచేతులతో పలుగు పైకెత్తు తాడు.)

కోటి:- రాఘువయ్యగోరూ. పెద్దదొరగారు, పెద్దదొరగారు,

చంద్రం:- ఏమిటిరా; (పలుగుదించాడు)

కోటి:- చచ్చిపోయాడు (ఏడ్చాడు)

చంద్రం:- (చేతుల్లోనుండి పలుగుజారి క్రిందబడింది దుఃఖంతో) నాన్నా (బయటకు పరుగెత్తాడు)

రాఘు:- యింకాచూస్తావేం! పదరా. దిక్కుమాలినాడా! (త్వరగా వెళ్ళబోయాడు. రంగారావు నిలబడ్డాడు.)

(తెర)

రైతుబిడ్డలు

అయిదవ రంగం

-:[తెర]:-

సీను:- (అది జగన్నాథరావు మేడ-ముందు వరండా హాలు. అంతా వెనుకటిసీనే-శ్యామల కూర్చుని విచారంగా పాట పాడుతుంది. క్రొత్త చీరె-మెడలో మంగళసూత్రం రాత్రి తలలో తురిమిన మల్లెపూలు వాడిపోయివుంటాయి కన్నీటితో ముఖమంతా కందిపోయివుంటుంది.)

పాట

శ్యామ:- తుదిఆశ మొదలంట
తెగిపోయె ఈరాత్రి
కారుమేఘపు తెరలు
జారెనే మననడుమ
బ్రతుకంత నీరాత్రి
దుఃఖభరమై తోచె ॥తు॥
మధుర స్వప్నాలన్ని
మటుమాయమైపోయె
మోయరాని హృదయబాధ
మరువలేని వలపుగాథ
మిగిలిపోయెనా? జీవితమే
పగిలి కూలెనా? ॥తు॥

(పాటఅయిపోయేసరికి తెరలో జగన్నాథరావూ, కామయ్యా పెద్ద పెద్దగానవ్వుతూ వస్తుంటారు. శ్యామల

కన్నీళ్లు తుడుచుకొంటూ లోపలకు వెళ్లిపోతుంది.
ఇద్దరూ వస్తారు)

జగ:- ఆ...(కూర్చుంటూ) ఏమిటా యేంజరిగిందిరా?

కామ:- ఇంకా జరిగేదేమిటీ (పక్కనే కూర్చొని) నేననగూడదు గాని. మళ్లీ వాళ్లకు స్వతంత్రమంటూ ఒకటి వుంటుందా? అని (నవ్వి) ఏమో. నాకు నమ్మకం లేదు.

జగ:- కొండనగ్గర ఆ చంద్రం గాడికి పట్టపగ్గాలున్నాయ్యటయ్యా! నాకు ఎంతసంబాల్లో గెలిస్తే మాత్రం. పెద్దా చిన్నా తారతమ్యం వుండక్కర్లా?

కామ:- అందుకేగా అనుభవిస్తున్నాడు. నేననగూడదుగాని. "చేసుకున్న వాడికి చేసుకున్నంత మహాదేవా,, అన్నారు పెద్దలు.

జగ:- అదంతా సరేగాని, ఆ రాఘవయ్యగాడికీ, వీళ్లకూ ఏమిట్రా సంబంధం?

కామ:- ఆ...సంబంధం ఏముందీ! ఏదో ఇంటిప్రక్క యిల్లు. నేననగూడదుగాని. ఆ నరసయ్యంటే వాడికిచచ్చేంత అభిమానం. అంతకంటే ఏముంటుంది?

జగ:- ఈ రాఘవయ్యగాడొకడు దాపురించాడయ్యా! మనకు శనిగ్రహమల్లేను.

కామ:- నేననగూడదుగాని. పట్లో ఎవరికి దేవాడికి గడ్డిసరకు లాధారం సరిపోతుందా?

జగ:- బాగా జెప్పావు. (నవ్వి) అదిసరేగాని ఈ సంవత్సరం భూమిసాగు పాడుబెట్టినట్లేనా?

కామ:- నాకు తెలిసినంతలో, చెట్టుకొకటి పుట్టకొకటి అయిపోయి

నయ్యా! ఆ నరసయ్య చావుతో భాగాలపంపిణీకోసం ఇంటికి తాళాలు వేశారా! నేననగూడదుగాని. నరసయ్య సంపాదించిన పశువులు ధాన్యాలు గంగలో కలిసినె ఇ వ్యాళ ఊళ్ళో గుక్కెడు మంచినీళ్ళు పుడతయ్యండి వీళ్ళకు?

జగ:- ఇప్పుడు ఈ చంద్రంగాడు చెల్లెలుదగ్గరకు చేరాడటగా?

కామ:- అంతకంటే వాడికి దగేముంది? నేననగూడదుగాని రంగారావు ఇంతలేసి అఘాయిత్యాలు చేస్తాడని నేను కలలోగూడా అనుకోలేదు.

జగ:- వాడికి నువ్వుబోధించినబోధ అలాంటిది. మరి...

కామ:- (నవ్వుతాడు) ఎద్దీ, ఆపాతప్పెంకంలోది ఒక నాలుగు పుగాకుతుంపు లిలాపడనెయ్యి.

జగ:- అదిసరేగాని. రేపు ఈ గ్రామపంచాయితీ ఎలక్షనులో ఈ సత్యంగాడు మనకు అడ్డమొచ్చేలాగునాడుర్రా?

కామ:- వాడిమొహం. వాణ్ణిచూచి భయపడతారేమిటి?

జగ:- ఈ ఊళ్ళోవున్న కుర్రవెధవలంతా వాడివెంట పడుతున్నార్రయ్యా.

కామ:- నేననగూడదుగాని కుర్రవాడికేం తెలుసురా? వుండేలు దెబ్బని నోరువాయిలేని ఈకురంకలేంజేసి ఎడుస్తారంటావు?

జగ:- అలా అనగూడదురా! వాడేదో ఈమధ్య గ్రామపునరుద్ధరణ కార్యక్రమం బుజానవేసుకొని నాట్కాళ్ళని, లైబ్రరీలనీ, హాస్పటలులనీ, వాడిశార్థం అని ఈ పిచ్చి జనానికి మందు వేశాడుకదరా?

కామ:- అదే నేనూ ఆలోచిస్తున్నాను. నేననగూడదుగాని. రంగారావుగాడిద్వారానే మనం వాడికి పుటంపెట్టాలి

జగ:- (ఆలోచనాపూర్వకంగా) అదే ఎట్లాగని?

కామ:- అసలు వాడినిరానీ ఇక్కడికి. నేననగూడదుగాని. ఊళ్ళో అనేకకులాల వాళ్ళున్నారు?

జగ:- (వుగాకిస్తాడు) వుంటే?

కామ:- కులపెద్దల్ని పట్టుకున్నామంటే ఈకుర్రకుంక లేంచేస్తారు. నేననగూడదుగాని, పెద్దవాళ్లే మనపక్షానచేరితే పిల్లకు ఇంటిదగ్గర తిండీగూడా పుట్టకుండాచేయగలం.

జగ:- (నవ్వి) నువ్వు అంతటివాడివి కాదనికాదు కాని ఆ పెద్ద వాళ్లు మనపక్షానికిరావటం ఎట్లాగా అని.

కామ:- (నవ్వి) ఆ,..దానికిగూడా ఒపెద్ద ఆలోచన దేనికి? "డబ్బుకు దాసుడు కానివాడిని ఈ భూప్రపంచంలో చూశావా? అని. నేననగూడదుగాని. అదంతా మన చేతిలోవుంది.

జగ:- డబ్బుపోతేపోయింది. ఓడిపోతే పరువుపోతుందికదా? అని.

కామ:- అ.. నేనుమాత్రం ఆలోచించటంలేదంటారా? ఈ ఊళ్ళో మనకమ్మజనాభా యెంతవుందో. అంతమంది నాయుళ్లున్నారు. నేననగూడదుగాని. వాళ్ల నాయకుడిని? చీల్చామా? యింకా ఆ సత్యంగాడికి ఒక్కవోటు వస్తుందండీ?

జగ:- అంత తేలిగ్గా వాళ్లుమాత్రం మనతరుపుకు రావద్దూ?

కామ:-ఎందుకురారండీ? ఒక్క వెయ్యిరూపాయలు వాళ్ల మొఖాన పారవేయండి. తరువాత నేనాడిస్తాను వాళ్లని. ఒకాట నేననగూడదుగాని. ఆ నాయుడు నాంచారయ్య మాటంటే అంతావింటారు?

జగ:- ఆ నాంచారయ్య కొడుకుగూడా సత్యంతో కలిసి ఎలక్ష నులో నిలుస్తాడటగా?

కామ:- (నవ్వి) నేననగూడదుగాని. మనం నాంచారయ్యనే నిలబెడదాం?

జగ:- అతను ఒప్పుకోవద్దూ?

కామ:-నేను ఒప్పిస్తాగా? మీకెందుకా భయం. (భీముడొచ్చాడు)

జగ:- ఏరా! మాలపల్లెలో ఎలావుందిరా యెలక్షను ప్రచారం?

భీము:- మా జోరుగా వుందండి! ఏందో! ...కవనాయాళ్ళు! ఆసత్యంగోరువత్తె గొర్రెలగుంపల్లె వెంట ...తున్నారండి!

కామ:-మరి,మీసంఘపెద్దలంతా ఏమైనట్లురా? నేననగూడదు గాని. ఈకుర్రకారుకు పెత్తనంయిస్తే యింకా ఒక్క రోజు మనంవూళ్ళో బ్రతకటానికేనా?

భీము:-అందుకే నేనూ యింటింటికీతిరిగి చెప్పానండి, ఒక్క యెదవనాయాలూ నామాట పట్టించుకుంటేనా?

జగ:- అయితే మీపల్లెలోఓట్లు మాకేం వట్రా?

కామ:-ఆ...ఎందుకురావు. నేననగూడదుగాని,వాళ్ళుమాత్రం మనుషులుగాదండి. ఏదో నాలుగురూపాయలు వస్తే ఉప్పుకూ పప్పుకూ వస్తయ్యనే వాళ్ళేడుపు.

భీము:- మాబాగాజెప్పారు, ఎక్కడికిపోతారండి మనల్ని కాదని.

జగ:- ఒక్కసారి మీకులపెద్ద నాగాయిని యిక్కడికి రమ్మని చెప్పరా?

కామ-ఒక్క నాగాయేనా? (నవ్వి) నేననగూడదుగాని ఈభీముడు గూడా ఒకప్పుడు కులపెద్దల్లోవాడే?

భీము:- ఆరోజులన్నీ పోయినైయండి. మాకుర్రనాయాళ్ళంతా ఎక్కొచ్చినాక మాపెద్దరికా లేమన్నా సాగనిత్తన్నారా? చత్తున్నారా?

కామ:- వాళ్ళు సాగనిచ్చే దేమిటిరా? నేననగూడదుగాని, అట్లా సాగించుకొనేశక్తి మీలోచావ. శ్రీధని చెప్పరాదూ! ఒరేయ్, నేనొక్కటి చెపుతానువిను, తెల్లవారిలేస్తే షావుకారుగారి చేలోకిరాకతప్పదు, మీ మాలపల్లి చుట్టూదొరగారిచేలేనయ్యె వాళ్ళుసక్రమంగా వినకపోతే వాళ్ళకుతగినశాస్తి జరుగితీరుతుంది. నేనన గూటదుగాని. ఏదో పేదముండాకొడుకులు మంచినీళ్లకుకూడా ముఖం వాచి చస్తున్నారని, మీపల్లెమధ్య బంగారంలాంటి మంచినీళ్ళభావిగూడా తవ్వించాడుకదరా! ఆపాటి కృతజ్ఞతన్న లేదేంరా? మీకు?

భీము:- అదేందండి. నన్నంటారు? మీరుచెప్పింది ఎప్పుడు చెయ్య లేదంటారు?

జగ:- కామయ్యా చెప్పిందాంట్లో మాత్ర తప్పేముందిరా? మీకుల పెద్దలంతా కుర్రాళ్లకునచ్చచెప్పండి. అవసరమైతే డబ్బుపారేద్దాం మొఖాన.

భీము:- అట్లాగేనండిదొరా!

కామ:- అంతేగాదురా! పల్లెలో కాస్త నోరుకలిగినవాళ్లని కాస్త్రతాగుడు అలవాటున్న వాళ్ళనుగూడా చేరదియ్యాలిరా! నేననగూడదుగాని, మీకు పొట్టపొడిచినా తెలివి కనుపించదేంరా? యింకా కులపెద్దనండావు?

భీము:- కామయ్యగోరూ! మీ్కై త్రాలకేంలెండి. ఆసత్యంగా

రొచ్చి మా యెదవ నాయాళ్ళను పురెక్కించిందాకా పురుగులల్లేనే పడుండారు మా కాళ్ళవద్దరా!

జగ:- వస్తాడురా! వస్తాడు! (పళ్ళుకొరికి) మనతో విరోధం పెట్టుకుని చంద్రంగాడు ఏమయ్యాడో! యిప్పుడు వీడి పనీ అంతేఅవుతుంది. వీళ్ళు మనకెక్కడ దాపురించారయ్యా! ప్రతివక్కడూ కత్తిపట్టుకు కూర్చుంటున్నాడు!

కామ:- గొంత్రకోవ్వండల్లా గొల్లవాడికేమంచిదని, వాళ్ళెంతవరకొస్తారో రానివ్వండి. నేననగూడదుగాని ఈఊళ్ళో నరసయ్య కుటుంబమో లేక షావుకారు కుటుంబమో, ఒక్కటే వుండాలి.

భీము:- మా బాగా చెప్పారండి. అంతె నన్ను మట్టుకు నన్ను ఎన్ని మాటలన్నారండి, యియ్యాల అనమను [illegible] ఆచంద్రంగాడిని.

జగ:- వాళ్ళకేం సిగ్గా ఎగ్గా. ఎప్పుడైనా అంటారు.

కామ:- ఒరేయ్ అసత్యంగాణ్ణి అణచివేసే మార్గంఏమీ లేదట్రా!

భీము:- ఆయన్ని ఏంచేస్తాం దొరా! మనిషి మానిప్పు లాంటి వాడయ్యా.

జగ:- ఆమార్గం కామయ్య ఆలోచించాలి.

భీము:- నేను మొట్టమొదటే చెప్పాను గదండి, ఆయన బదికుం డాడి గుడ్లుతో డేరకం కాదండీ యీయన.

కామ:- అఘోరించావులేరా! ఎధవ ఆవేళ ఎడ్లకు మందుపెట్టి రః ఙ్మంటే గరుడపక్షిలాగ తిరిగి వస్తివిగా! నేననగూడదుగాని యిక మీవల్ల అయ్యే పనులేమున్నాయిరా!

భీము:- అయ్యాల నేను చావిట్లోకెళ్ళేసరికే ఆ నరసయ్య గారు

వచ్చాడు. ఆయన్ని పడనెట్టి పారిపోయి వచ్చాను. ఈల్లేకపోతే ఎట్లాచేత్తారండి?

కామ:- నేననగూడదుగాని ఏదీ యివ్వాళ చూపించు. నీకు రోషం ఏమన్నా వుంటే?

భీము:- ఏంచేయమంటారేంది?

జగ:- కామయ్య చెప్పినట్లు కానియ్యవోయ్. నీవల్ల అర్ధణా ఆదా లేదు మాకు.

కామ:-అసత్యాన్ని కాస్తా వీధి మొఖంచూడకుండా చెయ్యాలి?

భీము:-అదే ఎట్లాగండి?

కామ:-ఎట్లాగేమిటిరా? మీ లోపల్లెలో దేనితోనో సంబంధం వుందని నేరంఆరోపించి ఒక రాత్రి (ఆగి) ఆ రెండు రెక్కలు విరిచివేసెయ్యి నేననగూడదుగానిఈ మాత్రం తెలియకపోతే నువ్వుయింకా కుల పెద్దవెట్లాగయ్యావురా

జగ:- (నవ్వి) కామయ్య లాంటివాడు నీకు సలహాదారుడై తే యింకా ఆలోచిస్తావేంరా!

భీము:- సరే! కానియ్యండి. మీాపుప్పువులుసూతిన్న ఈభీముడి తడాకా? (యింతలో రంగారావు వచ్చాడు. అంతా నిశ్శబ్దంగా వున్నారు కామయ్య నవ్వుతూ)

కామ:-రా! రా! రంగారావు! రా! నేననగూడదుగాని నాలుగు రోజులనుండి మరీకంటికి కనుపించటమేమూనేశావేంరా?

రంగా:-ఏదీ తీరిక దొరకటంలేదు బాబాయి రావాలంటేను.

భీము:- యింకా ఆయినెందు కొత్తాడండి అస్తిపంచుకోవంటే అయ్యనేపంచాడు

రంగా:-నోర్మూయ్ (కోపముతో అరచాడు)

కామ:-(కామయ్య నవ్వుతూ) వాడు అన్యాయను చంపితే, నువ్వు
చేసివచ్చిన ఘనకార్యం మాత్రం ఏముంది? మీ
అమ్మనికాస్తాచంపి దానిపేరునున్న అరెకరం మాగాని
అమ్మి కల్లుదుకాణానికి ధారపోస్తివిగా?

భీము:- నేనుచంపానేంది. అదేచచ్చింది చూచేడక్కలేక.

జగ:- ఎట్టాచస్తేనేం. మొత్తంమీద చచ్చిందిగా! (నవ్వి)
నువ్వూరుకోరా! కామయ్యకు కోపంవచ్చింది?

కామ:-దేనికండి వీడికి యిన్నేళ్ళువచ్చినై. నేననగూడదుగాని
అనేమాట అననిమాట తెలియక్కర్లా? వాడుమాత్రం
కావాలనిచేశాడా? పేరుమాత్రం వాడికొచ్చిందిగాని,
ఎవడిచావుకు ఎవడుకారణంరా? అంతాకర్మ?

భీము:- ఏదోబుద్ధితక్కువై అన్నా లెండి.

రంగా:- బాబాయి నీతోమాట్లాడాలి ఒకసారి ఇంటికొస్తావా?

కామ:- వస్తాలే! కాస్తాగు వెళదాం? అదికాదురా! నేననగూ
డదుగాని నలుగురిలో అంత అల్లరిపాలయ్యావేంరా!
దేనికిరా బాగాబ్రతికిన మమ్మల్ని యిట్టా బజారుపాలు
చేయటం? అంత పంచుకోవాలనేవుంటే మూడవకంటికి
వాడికి తెలియకుండా చేసుకోకూడదట్రా? అది నీకు
మాత్రం పరువా? మీ అన్నకు మాత్రం పరువా?
ఓరిపెద్దమ్మా! ఎంతపని చేశావురా?

రంగా:- దేనికి బాబాయి ఈసోదంతాను అట్లాంటి వెధవలతో
నాకు మంచేముంది చెడేముంది?

జగ:- నువ్వు చంద్రాన్ని వెనకేసుకొస్తున్నావుగాని, అతను
మాత్రం చేసినతప్పేముంది? తనఆస్తిని అపహరిస్తుంటే

చూస్తూ ఎవరైతేమటుకు ఏట్లావూరుకుంటారు?

భీము:- సత్యం చెప్పారండి.

కామ:- నువ్వునోర్ముయ్యవోయ్. పెద్ద సత్యవేత్తవు బయలు దేరావు. యివ్వాళవీధిలోకొస్తే నలుగురూ అనేమాటలు వింటుంటే కడుపుతరుక్కుపోతుంది. నేనగూడదుగాని. నీకేం ఊడగొట్టిన నాగటిమేకల్లే పయవా! మర్యాదా?

రంగా:- అదంతా యిప్పుడెందుకులే పోనియ్యి బాబాయి. నీతో మాట్లాడాలి వస్తావా?

జగ:- వెళ్ళవయ్యా! రంగారావు అలానిలబడేవున్నా వేంకూర్చో

రంగా;- పరవాలేదులెండి నేనువెళ్ళాలి. త్వరగాను.

కామ:- (నవ్వుతూ జగన్నాధరావుకు సైగచేస్తాడు) అలాగే నిలబడ్డావేంరా? వెళదాంలే కూర్చో? నేననగూడదుగాని యింత అమాయకుడివైతే ఎట్లాబ్రతుకుయవురా పెద్దమ్మా?

రంగా:- (మాట్లాడడు)

భీము:- మీరుండగా ఆదొరకు భయమేమిటండి! (నవ్వాడు)

జగ:- (ఆగమని సైగచేసి) ఏమయ్యా రంగారావు. కాస్త లెక్కచూచి ఆనోటుతాలూకూపైకం పంపుతావా? నాకుచాలా అవుసరంగా కావాలిస్తొచ్చింది! యిప్పుడు

రంగా:- యింకాపదిరోజులాగండి. ఈభాగాల పంపిణీ తెగితే మీం బాకీఅంతా సుప్తాగాయిచ్చేస్తాను.

జగ:- అంతా యివ్వనక్కరలేదులే. అందులో సగం యివ్వు. ఈయిబ్బంది గడుస్తుంది.?

రంగా:- ఇప్పుడు నాదగ్గర ఐదువందలుమట్టుకు ఎక్కువవున్నయి

జగ:- అయిదువందలేమిటయ్యా రంగారావు?

రంగా:- నోటువ్రాసింది వెయ్యిరూయలకేఅయినా, ఇప్పుడు ప్రస్తుతం అయిదువందలు చెల్లవేద్దాం మనుకుటుంన్నాను!

జగ:- అదేమిటయ్యా! నోటు వెయ్యిరూపాయల కేమిటి? పది వేలకై తేను. మరచిపోయినట్లున్నావే?

రంగా:- (అదరిపడి) పదివేలకా? అంతడబ్బు ఎప్పుడిచ్చారునాకు

జగ:- నేను అబద్ధంవ్రాయించుకున్నానంటావా? ఈ భీముడు చేతనేగా నీకు తొమ్మిదివేలూ కావాలంటే పంపింది?

భీము:- ఔనండిదొరా? ఆరూల నాచేతులతోనే తీసుకెళ్లి యిచ్చాను.

కామ:- (మెదలకుండా చుట్టకాలుస్తుంటాడు.)

రంగా:- నోర్మూయ్. వెధవ! అబద్ధం ఆడావా! డొక్క పగల దీస్తాను.

భీము:- (కోపంగా!) అబద్ధం ఆడాలిసిన పనినాకేం వుందండి. తీసుకోని లేదని మీరే అబద్ధం ఆడుతున్నారు!

జగ:- కావాలంటే నోటు చూచుకో ఎంతకు వ్రాశావో తెలుస్తుంది.

రంగా:- (కోపంతో) చూచుకుంటే ఎముంటుంది. వ్రాసుకుంటే వుంటుందిగాని. ఇలా ఎంతమంది కాపురాలుతీస్తావు అన్యాయంగా నోటులు వ్రాయించుకొని.

కామ:- ఈ ఘోరా పెద్దమ్మా! నేనులేకుండా నువ్వు నోటు వ్రాయటం దేనికి? యిప్పుడు ఏడవటం దేనికి? అన్నీ తెలివితక్కువపనులు చేసుకుని అఘొరించి యివ్వాళ

ఏడిస్తేలాభమేముంది? నేననగూడదుగాని. షావుకారు మాత్రం అబద్ధం ఆడతాడా? చెప్పు?

రంగా:- (కోపంగా) అయితే; నేను తీసుకెళ్లలేదంటున్నానా?

కామ:- నన్నడుగుతావేంరా? నేననగూడదుగాని. నేనున్నానా? నోటు వ్రాసినప్పుడు?

రంగా:- నాకు చదువురాదని మీయిష్టం వచ్చినట్లు నోట్లు వ్రాయించుకుంటారూ? ఛీ. ఈఅబద్ధాల గడ్డి తినక పోతేనేం?

జగ:- (పెద్దగా) నోర్మూయ్. పళ్లుదగ్గర పెట్టుకుని మాట్లాడు జాగ్రత్త!

రంగా:- అట్లాగా? నీ అంతు తేలుస్తాను బజార్లోకిరా! యిట్లా ఎందరి కొంపలార్పుతావు! (కామయ్యతో) అట్లా నంగి నంగి కూర్చున్నావేం! ఇంతకిరాతకేంచేస్తాగా? మీకంటే కుక్కలు నయ్యం

జగ:- (కోపంగా) భీముడు!

భీము:- పదవయ్యా బయటకు. ఊరికేవాగావంటే చచ్చిన కుక్కకు మల్లే కాళ్ళకు తాడుగట్టి కట్టమీదకీడుస్తా!

రంగా:- గుండెలుంటే అడుగుముందుకు వెయ్యమను తెలుస్తుంది

జగ:- నెట్టివేయండిరా! బయటకు. ముండ! వీడిచ్చేదేమిటి? శేపీపాటికికల్లా నెత్తురుబొట్లుతోసహా కక్కిస్తాను.

రంగా:- అదే. తొందరపడకు తెలుస్తుంది.

జగ:- ఏమిటోయ్ తెలిసేది. నీబాబుతో చెప్పుకోపోయి అట్లా చూస్తావేంరా! నీకాడు చెప్పేది?

భీము:- ఇక్కడనుండిపోతావా? మెడమీద కర్రవేసి నెట్టమం

టావా? (భీముడుదగ్గరకు వెళతాడు. రంగారావు చెయ్యియెత్తి కొట్టబోతాడు. కామయ్యవచ్చి వదిలించ బోతాడు రంగారావు వదిలించుకుని రివ్వునా వెళ్లిపో తాడు కోపంతో. అంతా వెనుకనుండి విరగబడి నవ్వు తుంటారు. ఇంతలో తెరలో జగన్నాధరావు నౌకరు. పెద్దగా అరుస్తూవస్తాడు.)

నౌక:- దొరగారూ! దొరగారూ! శ్యామలమ్మగారు బావిలో దూకింది. తొందరగారాండి దొరా!

కామ;- భావిలో దూకిందా?

జగ:- అమ్మాయ్. (లోపల కెళ్లిపోయాడు) యెంత పని చేసిందిరా!

కామ:- పదరా! ఇంకా అట్లాచూస్తావేం? నిన్నుకాదురా! దున్నపోతల్లే కదలవేం? నేననగూడదుగాని. మిమ్మల్ని దేనికిపుట్టించాడురా దేముడు. (వెళ్ళిపోయాడు లోప లకు)

భీము:- మీకుమల్లే కొంపలార్పమని పుట్టించలాదన్ను. (రో షంతో లోపలకు వెల్లాడు.)

(తెర)

-: రైతుబిడ్డలు :-

ఆరవ రంగము

[తెర]

సీను:- (అది సత్యంవుంటున్న రాఘవయ్యగారి ఇల్లు. సుశీల విచారంగా ఆ సాయంత్రం వేళ మంచాలు బయటకు జేర వేస్తూవుంటుంది. (పక్కచుట్టలు తెచ్చి మంచంమీద పడ వేసి కొద్దిసేపు విచారంగాకూర్చొని, కన్నీరుకారుస్తూ మెల్లగా పాట పాడుతుంది.)

సుశీ:- (పాట)

ఏమౌనో! మా బ్రతుకు కేమౌనో!
ఏమి తెలియదాయెగా
వెలుగు కానరాదుగా
ఏమౌనో.........॥ఏ॥
ఏనాటికానాడు ఏటిలోపడవలా
చుక్కాని తెరచాప ముక్కలైపోయి
నడిఏటిలో మునుగునో, ఈనావ
నదితీరమే జేరునో! ॥ఏ॥
ఎందుకో మాపైన అంధకారపునీడ
మాదైన లేదేమి పాడు వెన్నెలజాడ
ఎదపైన వ్యధలాయెనే!
మదిలోన దిగులాయెనే! ॥ఏ॥

(పాట అయిపోయేసరికి చంద్రంవచ్చి వెనుకనిలబడి విచారిస్తూ వుంటాడు. గడ్డం పెరిగివుంది. ముఖంచిన్న బోయివుంది. సుశీల కన్నీళ్ళుతుడుచుకుంటూ వెనుదిరిగి చూచి దుఃఖాన్ని ఆపుకోలేక చంద్రహృదయంమీద వాలిపోయింది!)

సుశీ:– అన్నయ్యా ! (ఏడుస్తోంది)

చంద్రం:– సుశీ... (కన్నీళ్ళురాలాయి) దేనికేడుస్తావు ఊరుకో అంతా అయిపోయింది. చేతులారా సర్వ నాశనం అయిపోయాము. పరులచేతులలో కీలు బొమ్మలమైపో యాము. ఈ పడి పంచలలో తల దాచుకుంటున్నాం. వీధిలోకివెళితే సిగ్గుతో తలవాలి పోతూవుంది.

సుశీ:– అన్నయ్యా ! (దూరంగా వెళ్ళి నిలబడ్డాడు. కన్నీళ్ళు తుడుచుకుంటూను. దుఖంతో ముఖంకప్పుకున్నాడు.)

చంద్రం:– నీ అన్నలు సరైనవాళ్ళయితే నీకు యిలాంటి గతెం దుకొస్తుందే సుశీ...—— ——

సుశీ:– అదంతా నా దురదృష్టంలే అన్నయ్యా !

చంద్రం:– ఎవరి దురదృష్టమైనా అనుభవిస్తుంది మన మేగా ? ఆనాడు నేను ఎడ్లపందాలకు వెళ్ళకుండావుంటే ఈనాడీ ఘోరం జరిగేదికాదుగా ?

సుశీ:– నువ్వుమాత్రం కావాలని చేశావా ?

చంద్రం:– ఎందుకు చేయలేదు? మనకు తగనివిషయాల్లో తల దూర్చటంమాత్రం తప్పుగాదూ? (సత్యంవచ్చాడు)

సత్యం:– ..చేతులు కాలినాక ఆకులుపట్టుకుంటే,, యేముంది? యిందులో అంతా భాగస్థులమేగా? ఒకరినొకరు అర్థంచేసుకోలేక యిలా నాశనం అయ్యాం, గత జల సేతుబంధనం, జరిగినతప్పుల్ని మరచిపోకుండా, ముం దైనా జాగ్రత్తగానడిస్తే యిలాంటి బాధలురావు.

సుశీ:– ఎలా మరచిపోతాము. బంగారంలాంటి సంసారం పాడ య్యింది. నాన్ననుపోగొట్టుకున్నాం. పదిహేనుపుట్లు

ధాన్యంపండేపొలం సాగులేకుండా పాడుపెట్టుకున్నాం.

(కన్నీళ్ళతో గొంతుపూడిపోయింది.)

సత్యం:- ఆ...విన్నావా చంద్రం. రాత్రి శ్యామల భావిలోపడి చచ్చిపోయింది.

చంద్రం:- (పలుకడు. కన్నీళు జారిపడ్డయిక్రింద)

సుశీ:- ఎంతపనిచేశారు! దుర్మార్గులు. దాన్నిబతుకుని పాడు చేశారు. అన్నయ్యను చేసుకోవాలని యెంత ఆరాట పడింది.

(చంద్రం నిలవలేక లోపలకు వెల్లిపోయాడు.)

సత్యం:- సుశీ! నేనువచ్చేసరికి చాలా పొద్దుపోతుందేమో! మీరు నాకోసం ఎదురుచూడకండి.

సుశీ:- అసలే చీకటిరోజులు. మీరు పెందలాడే రాకూడదూ! మనపరిస్థితి బాగాలేదయ్యే. (విచారంగా అంటుంది.)

సత్యం:- మరేంపరవాలేదు తొందరగానే వచ్చేస్తాను. చీకటి పడింది వెళ్లి దీపంవెలిగించు. (వెళ్లాడు.) సుశీలలోప లకువెళ్లి లాంతరు వెలిగించుకొచ్చింది. రాఘవయ్య వచ్చాడు.)

రాఘు:- ఓరి వాళ్ళ తల్లి శిగ్గొయ్యా! యెంతపనిచేశార్రా చివ రకు.

సుశీ:- ఏమిటి బాబాయి?

రాఘు:- ఆ! ఏముంది. మనరంగడ్నే మెడబట్టి బయటకుగెంటా రంట.

సుశీ:- దేనికి?

రాఘు:- అదే! ఆ డబ్బుదగ్గరపేచీయే. వెయ్యిరూపాయలిచ్చి

పదివేలకు నోటు వ్రాయించుకున్నారని చెప్పానుగా?
ఇవ్వాళ వీడు కర్రపట్టుకొని ప్రొద్దుటినుండి ఊరిమీద
తిరుగుతున్నాడు దేనికోసరి?

సుశీ:- ఏదన్నా అఘాయిత్యం చేస్తాడేమో బాబాయి. ఊళ్ళో
పోలీసులుగూడా వున్నారు!

రాఘు:- నేను పిలిచినా వినకుండా తూరుపువైపుగా బడివెళ్ళాడు.
సత్యం ఎక్కడున్నాయి?

సుశీ:- ఎలక్షను ప్రచారంకోసం పల్లెలోకి వెళ్ళాడు. (బయట
ఉరుములు, మెరుపులు వినిపిస్తాయి.) వర్షం వచ్చేలా
గుంది. అసలే చీకటి, ఎక్కడో వెల్లాడు.

రాఘు;- నేనూ వెళ్ళొస్తా లేమ్మను.

సుశీ:- కాస్త వెళ్ళిరా బాబాయి. అసలే మారోజులు బాగాలేవు.
ఈ పాడుఎలక్షను మాకోసమే వచ్చినట్లుంది. వారికి
నిద్రాహారాలు లేవు.

రాఘు:- వాడు అట్లాచేస్తున్నాడంటే ఇవ్వాళ ఆ జగన్నా
థంగాడికి ఒక్క ఓటు పడ్డట్టులేదు.
(మళ్లీ శబ్దాలు వినిపిస్తాయి)

సుశీ:- (కంగారుగా) త్వరగా వెళ్ళిరా బాబాయి.

రాఘు:- వెళుతున్నాలే (వెళ్ళాడు చంద్రం వచ్చాడు.)

సుశీ:- ప్రొద్దుపోతుంది. భోంచేద్దువుగాని లే అన్నయ్యా!

చంద్రం:- నాకు ఆకలిగా లేదు సుశీ

సుశీ:- ప్రొద్దునెప్పుడో అయినట్లు పోయినట్లుగా తిన్నావు.
యిట్లా ఆరోగ్యంపాడుచేసుకుంటే ఎట్లాగన్నయ్యా!

చంద్రం:- (నిట్టూర్చి) నన్ను బాధపెట్టకు. నువ్వెళ్ళి భోంచెయి.

(ఇంతలో సత్యాన్ని చేతులమీద వేసుకొని రాఘవయ్యా, మరొకమనిషి తీసుకొస్తారు. సత్యం తలంతా రక్తప్రవాహంలో మునిగిపోయింది)

సుశీ:- బాబాయి, ఏమిటది?

రాఘు:- ముందు వీరిని పడుకోబెట్టనియ్. ఒరేయి చంద్రం ముందు డాక్టరుకోసం వెళ్ళిరా త్వరగా!

చంద్రం— ఏమిటి, ఎవరు కొట్టారు బాబాయి?

రాఘు:- అన్నీ తరువాత చెప్తాను. ముందు నువ్వు వెళ్ళిరా బాబు?

సుశీ:- (ఏడుస్తూ) కానీయండి, (చంద్రం బయటకు పరుగెత్తాడు) ఏమిటి బాబాయి ఎవరు చేశారీపని?

రాఘు:- ఇంకెవరమ్మా మా రంగడే! నలుగుర్ని వెంటబెట్టుకు వచ్చి పుల్లకర్రతో కొట్టి చంపేస్తున్నాడు. ఎవరు చేసిందీ తెలియలా? (రంగా రాఘవునివెంట వచ్చాడు, ముఖం క్రోధంతో ఎర్రబడి వుంది. సుశీలకు క్రోధం, దుఃఖం రెండూ వచ్చినై, రివ్వున లేచింది)

సుశీ:- (ఏడుస్తూ) ఏమిటన్నయ్యా యిది చిన్నప్పుడు నన్ను నీ చేతులతో ఎత్తుకొని పెంచావే! నీకు మేముచేసిన అపకారం ఏమిటి? నాపసుపూ, కుంకం నీచేతులతోనే తుడిచేస్తావా! నీకంత కోపంగావుంటే నన్ను చంపలేకపోయావా?

రంగా:-(ఆవేశంతో) సుశీ...

సుశీ:- ఆమాటంటానికి నీకు నోరెలా వచ్చింది? నాగడపత్రొక్కటానికి సిగ్గెలా లేకపోయింది? ఏదో నలిపంచల్లో తలదాచుకుంటున్న మమ్మల్ని యిలా నాశనం చేస్తావా? నాన్నను

చంపావు, పరువుమర్యాదల్ని పాడుపెట్టావు. యింకానీకు
దాహం తీరలేదు? నా యీ తాళిబొట్టు కూడా త్రెంచి
తేకాని నీకు నిద్రపట్టలేదా?

రంగా:-(కర్ర క్రిందపడిపోయింది, కన్నీళ్ళలో ముఖం తడిసిపో
యింది) సుశీ నన్ను మీరందరూ లాగే అపార్థం చేసుకు
న్నారు, నేనూ అలాగే అర్థం చేసుకున్నాను. అందుకే
యింతవరకూ నా కసహ్యం, కాని నేనెంతరాక్షసుడి
నైనా, నీమంగళసూత్రం త్రెంచలేదమ్మా?

సుశీ:- ఛీ, యింకా సిగ్గులేక మాట్లాడుతున్నావా? పో! నా
యింట్లోనుండి పో! (ఏడుస్తూంటుంది)
చంద్రం పరుగెత్తుకుంటూ వచ్చాడు, రంగారావును
చూచి అదిరిపడ్డాడు, రంగారావుతో ఏదో చెప్పబోయి
చెప్పలేకపోయాడు)

చంద్రం-బాబాయి, వీడిని పారిపొమ్మను పోలీసువాళ్ళు వస్తున్నా
రు, కామయ్యను చంపేసివచ్చాడు, త్వరగా వెళ్ళమను.

రాఘు:-కామయ్యనా?

చంద్రం-ఔను.

సుశీ:- ఎంతపని చేసినావయ్యా వెళ్ళిపో త్వరగా,
(అంతా ఆశ్చర్యపోతారు)

రంగా:-అక్కర్లేదు, రానీయి బాబాయి, నేను అవివేకంతో
చేసిన పనులకు ప్రాయశ్చిత్తం అనుభవించాలిసిందే
(కన్నీళ్ళు కారుస్తాడు)

చంద్రం-అవన్నీ తరువాత మాడొచ్చు త్వరగా వెళ్ళమను, బావ
నుకొట్టింది భీముడట, వాడిని పట్టుకున్నారు, కామయ్య చచ్చి

పోయాడు, పట్టుకుంటే వురిశిక్ష వేస్తారు వెళ్ళమను.

సుశీ:- అన్నయ్యా! వెళ్ళన్నయ్యా! త్వరగా వెళ్ళిపో.

రాఘు:-ఓరి పెద్దమ్మా! యింకా ఆలోచిస్తావేం వెళ్ళరా! చివరకు ఎంతకాడికి తెచ్చావురా! (బయటఅంతాగోల, పోలీసుల విజిల్సు వినుపిస్తుంటాయి)

రంగా:-(రంగారావు ముఖం పొంగింది, ఆవేశంపట్టలేక) అన్నయ్యా! నన్ను క్షమించు, (కాళ్ళమీదపడ్డాడు)

చంద్రం-అదితరువాత చూచుకుందాం, లే పారిపో, (లేవదీస్తాడు) బాబాయి డాక్టరొస్తున్నాడు, బావకు కట్టు కట్టించు, పదరా, పద. (చెయ్యిపట్టుకుని లాక్కువెళ్ళాడు దొడ్డిదారిని)

సుశీ:- బాబాయి, (అంటూ సుశీల పడిపోయింది)

[తెరలో పాట]

ఎవరు ఏలినా, ఎవరు రాలినా
ఏమున్నది ఈ స్మశానంలో
క్రౌర్యం! కార్పణ్యం, దౌర్జన్యం
కలిగించిన మారణహోమం
గుండె గుండెకుమధ్య
ఘోషించు ద్వేషాలు
ఆరిపోయే దెన్నడన్నా
మన ఆత్మలకు శాంతిఏదన్నా.

[తెర]

శ్రీసాయి ప్రింటింగ్ ప్రెస్, షరాబ్ బజార్, తెనాలి.